


## వైభవంగా రామువులోరి నిత్య కళ్యాణం


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



సోమవారం 05, ఫిబ్రవరి 2024 16 పేజీలు




# అడవుల్లో.. అరాచకాలు

- గడచిన పాలనలో చెలరేగిపోయిన మాఫియా
- వీరి అక్రమాలపై ఓ అమాత్యుడి నిఘా
- రూ.కోట్ల విలువైన మెటీరియల్ సరఫరా
- ఇన్నాళ్ళకు బయటపడ్డ భాగోతాలు
- గోదారి ఇసుక అంటూ నేటికీ బుకాయింపులు
- పూర్తయిన పనులపై అత్యున్నత పరీక్షలు జరిపించాలి
- స్పందన లేకుంటే ప్రజాప్రయోజనాల వ్యాజ్యానికి సిద్ధం

## సీతారామాలిఫ్ట్‌కి యథేచ్ఛగా రిజర్వ్‌ఫారెస్ట్

అశ్వారావుపేట/సత్తుపల్లి:ప్రభాతవార్త ; బిఆర్ఎస్ సర్కార్ హయాంలో సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ కాలువ పనుల్లో అంతులేని అవినీతి జుత్తువిరబోసి కరాళనృత్యమాడినట్లు కనపడి పోతున్నది. సాక్షాత్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖా మాత్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డే రూ.7500 కోట్ల దుర్వినియోగమైనట్లు వ్యాఖ్యానించిన నేపథ్యంలో ప్రభాతవార్త ప్రతినిధుల బృందం అసలేం జరిగిందో ఆరాతీస్తే విస్తుపోయే నిజాలు అనేకం వీధినపడుతున్నాయి. దుమ్ముగూడెం-సత్తుపల్లి ట్రంక్ మధ్యన కొనసాగుతున్న కాలువల సివిల్ వర్కుల్లో నిబంధనలను గాలికొదిలేసినట్లు ధృవపడుతున్నది. ఇదే విషయాన్ని రెండురోజులుగా చెబుతున్నాం. నేటి వార్తలో కొత్తవిషయాలేమంటే.,దీనికి సంబంధించి మరిన్ని ఆధారాలు లభ్యమయ్యాయి. అంకంపాలెం-ఆర్లపెంట గ్రామాల మధ్యన కంపెనీ క్యాంపులో పెద్దఎత్తున పెట్టిన ఇసుక నిల్వలను ఆదివారం పరిశీలించినప్పుడు., అక్కడున్న సైట్ ఇంచార్జి ఒకరు గండుగులపల్లి పాయింట్‌నుంచి "అరువు తెచ్చుకున్నామంటూ" అడగకముందే భుజాలు తడుముకున్నారు. పైగా ఆ మెటీరియల్ గోదావరి ఇసుక కాదని స్పష్టమవుతున్నది.

2వ పేజీలో...




# పాప చేరింది..

## పాపం పండే రోజుంది..!



భద్రాచలం, ప్రభాతవార్త : ముక్కుపచ్చలారని పసికందు... అందులోను ఆడబిడ్డ ... కన్నులు తెరువకముందే ఊరు దాటించేశారు... అంగట్లో ఆడబిడ్డ అమ్మకమా ...!? లేక దత్తత ... రకరకాల ప్రశ్నలు ... సంచలనం సృష్టించిన పాప మాయాజాలం కథ చివరి అంకానికి వచ్చింది... పసికందు ఎట్టకేలకు శిశు గృహకు చేరింది ... నిబంధనలు ఉల్లంఘించిన పాత్రదారుల మెడకు ఇక ఉచ్చు బిగిసే రోజే మిగిలింది ... భద్రాచలంలో పసికందు మాయాజాలం సంఘటన రసకందా యంలో పడింది ... ఇందుకు సంబంధి ంచి ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం ...

- శిశు గృహకు పసికందు తరలింపు
- అమ్మకమా ..?!
- ఐచ్ఛికమా ?
- వేదికపైకి పాత్రదారులు
- త్వరలో అరెస్టుకు రంగం సిద్ధం
- తుది దశకు పాప మాయాజాలం మిస్టరీ

## ఖమ్మంలో నలుగురు బంగ్లా దేశస్తుల అరెస్ట్

### 19 ఏళ్ల క్రితం అక్రమంగా ఖమ్మం వచ్చిన నిందితులు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

19 సంవత్సరాల క్రితం అక్రమంగా బెంగళూరుకు వచ్చి నిబంధనలకు విరుద్ధంగా తమ తమ పేర్లను మార్చుకొని ఆధార్ ఆ తర్వాత ఓటు హక్కు పాన్ కార్డు కొందరైతే పాస్పోర్ట్ కూడా సృష్టించుకుని ఖమ్మంలోనే జీవనం సాగిస్తున్నట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. వారిని ఖమ్మం పోలీసులు పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. నగరంలో ఎవరైనా విదేశీయులు అక్రమంగా ఎక్కడైనా ఉన్నట్లయితే పోలీసులకు సమాచారం

2లో...

# ప్రత్యేక అధికారులపైనే.. ఆశలు



ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి : సర్పంచ్ అంటే గ్రామీణ స్థాయిలో పెద్ద పదవి, మా తాత సర్పంచిగా పనిచేశారు అని తర్వాత తరం కూడా గొప్పగా చెప్పుకునే పదవి, కానీ గత ఐదేళ్లు సర్పంచ్ పదవులు నిర్వహించిన వారిలో ఎక్కువమంది అప్పుల పాలయ్యారు. కొందరైతే తమకున్న పొలంలో కొంత భాగం అప్పుల కోసం అమ్మేశారు కూడా.. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం తాము చేసిన పనులకు బిల్లులన్ని వచ్చేదాకా తమను కొనసాగించాలంటూ వారు డిమాండ్ చేస్తున్నారు. ఈనెల 5న ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు రాష్ట్ర సర్పంచుల సంఘం, సిద్ధమైంది. గత 18 నెలలుగా స్టేట్ ఫైనాన్స్ నిధులు విడుదల కాకుండా ఆగిపోయాయి. దాంతో చిన్న పంచాయతీకి కూడా దాదాపు రూ.27లక్షల నిధులు పెండింగ్‌లో ఉండిపోయాయి. ఇప్పుడు కొత్తగా ప్రత్యేక అధికారులు నియమింపబడ్డారు. వారి సహకారంతో ఆ బిల్లులు రాబట్టుకొని అప్పుల నుండి బయటపడేందుకు మాజీ సర్పంచులు ఎదురుచూస్తున్నారు.

2లో...

- బిల్లులు కోసం ఎదురుచూస్తున్న మాజీ సర్పంచులు
- 18 నెలలుగా ఆగిన స్టేట్ ఫైనాన్స్ నిధులు

# అడవుల్లో అరాచకాలు





(మొదటి పేజీ తరువాయి..)

చుట్టుపక్కలున్న కేంద్ర రిజర్వ్‌ఫారెస్ట్ లోని అనేక చిన్నచితకా వాగులనుంచి సేకరించినట్లు తెలిసిపోతున్నది. కొందరు మాఫియాగా మారి.,లిఫ్ట్‌కి సంబంధించిన సబ్‌కాంట్రాక్టర్లతో చేతులు కలిపి ఈ పనులకు పాల్పడుతున్నట్లు చాలా రోజులుగా వార్తలు గుప్పుమంటున్నాయి. తరచి చూడగా ఈరోజున అది నిజమైంది. అర్లపెంట క్యాంపులో డంప్‌కాబడిన ఇసుకని పరిశీలించినప్పుడు అందులో "పార్టికల్ యూనిఫామిటి" లేదు. అనేక సైజులు కలిగిన రేణువులు అందులో ఉన్నాయి. ఖచ్చితంగా అది నదుల్లోనిది కాదు. ఈరోజున సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది. గడచిన రెండేళ్ళకు పైగా అటవీప్రాంతాల్లో నడుస్తున్న సివిల్ వర్కులపై ఉన్నతస్థాయి పరీక్షలు నిర్వహిస్తే అందులో వాడిన ఇసుక ఏ క్యాటగిరిదో ఇట్టే చెప్పేయవచ్చును. రాబోయే రోజుల్లో పరిస్థితులు అక్కడిదాకా వచ్చేలాగే ఉన్నాయి. ఎందుకంటే ఈ మాఫియాలోని ఒకరిద్దరు గడచిన ఎన్నికల్లో ఓ ప్రముఖుడి మనసునొప్పించారు. దాంతో వ్యవహారం రాష్ట్రనీటిపారుదల మంత్రిత్వశాఖ టేబుల్‌మీదకు చేరబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. రెండు మూడేళ్ళుగా ఈ అక్రమం అడ్డుఅదుపూ లేకుండా రంకెలేస్తున్నది. అంటే పూర్తయినట్లు చెబుతున్న కాంక్రీట్ పనుల్లో ఎంతమేర ఈ నాసిరకం ఇసుకవల్ల నిర్వీర్యమైపోయిందో ఊహించడం పెద్దకష్టంకాదు. ఈ వ్యాపారంలో కోట్ల రూపాయలు చేతులు మారినట్లు తెలుస్తున్నది. దమ్ముపేట-అశ్వారావుపేట రిజర్వ్‌ఫారెస్ట్ చుట్టుపక్కల ఉన్న కొందరు బడాబాబులు ఈ సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ పనులవల్ల కుబేరులైనట్లు చెప్పుకుంటున్నారు. మొన్న తొలివార్త ఇచ్చినప్పుడు కెనాల్స్ మీద సిమెంట్ పనులు చేస్తున్న వాళ్ళని అక్కడున్న ఇసుక ఎక్కడిదని అడిగాం. అందుకు వాళ్లేమన్నారంటే.,అర్లపెంట డంప్ నుంచి వస్తుందన్నారు. అంటే దీని అర్థమేమంటే వాగుల్లోని ఇసుకని డంప్‌లో కుప్పగా పోసేస్తే శంఖులోపోస్తే తీర్థం అయిన చందంగా.,క్యాంప్‌లో కుప్పేసిడితే అది గోదారి ఇసుక అయిదని భ్రమించే ప్రయత్నమేదో ఇక్కడ జరిగినట్లు అనుమానం వస్తున్నది. ఈ వ్యవహారమంతా ఇప్పుడు రాజధానికి చేరింది. త్వరలో దీనిపై ఉన్నతస్థాయి విచారణ జరుగబోతున్నట్లు సమాచారం.

**చట్టాలు ఏం చెబుతున్నాయి ?**

కేంద్ర రిజర్వ్‌ఫారెస్ట్ ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాల నివారణకోసం సెక్షన్ 23సిఆఫ్-ఎంఎండిఆర్‌ఏక్ట్-1957 ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలకూ అధికారాలను కట్టబెట్టింది. ఎలా అడ్డుకోవాలో అనేక మార్గదర్శకాలు చేసింది. నిందితులు ఎక్కడైనా పట్టుబడితే ఎలాంటి శిక్షలు వేయాలో నిర్దేశించింది. దీంతోపాటుగా జాతీయ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారు ఓఏ నెంబర్: 360/2015 పై ఎన్‌జిటిబార్ అసోసియేషన్ వర్సెస్ యూనియన్‌ఆఫ్ ఇండియా అండ్ అదర్స్ లో 05.04.2019 తేదీన సంచలన తీర్పు చెప్పింది. ఇలాంటి తీర్పులను ఎన్‌జిటీ అనేక రాష్ట్రాల కేసుల్లో వందల పిటిషన్లు పరిష్కరించింది. అలానే సుప్రీంకోర్టు (1) 1997లో ఎంసి.మెహతా వర్సెస్ కమల్‌నాథ్.,(2)1996లో వెల్లూర్ సిటిజన్‌వెల్ఫేర్ ఫోరం వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లోకూడా కేంద్ర రిజర్వ్‌ఫారెస్ట్‌లోని శాండ్ మైనింగ్ మీద కఠిన చర్యలు తీసుకుని జీవకారుణ్య సమతుల్యతని కాపాడాలని కరాకండిగా చెప్పడం జరిగింది. 1 ఎస్‌సి 388 ప్రకారం "సిద్ధాంత ప్రజా విశ్వాసం (పబ్లిక్‌ట్రస్ట్ డాక్ట్రైన్) ని సమాజానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలేదనని తీర్పు చెప్పారు. ఇంకో ప్రధాన అంశం ఏమంటే ఇలాంటి వందలాది సంఘటనల నేపధ్యంలో 2020 జనవరిలో మినిస్ట్రీఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లయిమేట్ ఛేంజ్ విభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ మానిటరింగ్‌గైడ్‌లైన్స్ ఫర్ శాండ్ మైనింగ్ అనే ఒక సంచికని విడుదల చేశారు. 83 పేజీల ఈ డ్రాఫ్ట్‌లో సెంట్రల్ రిజర్వ్‌ఫారెస్ట్ ఏరియాలోని వాగువంకల్లోని ఇసుక తవ్వకాలను ఉక్కుపాదంతో అణచివేసేందుకు అనేక నిర్దయాత్మక విధివిధానాలను రూపొందించారు. అవన్నీ చదివితే ఈ సీతారామాలిఫ్ట్ విషయంలో ఎంత దారుణంగా నిబంధనలను అతిక్రమించారో అర్థమవుతుంది. ఓ సామాజిక సేవా సంస్థ ప్రజాప్రయోజనాల వ్యాజ్యానికి సయితం సిద్ధమవుతున్నది.

## వైభవంగా రాములోరి నిత్యకళ్యాణం

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సన్నిధిలో ఆదివారం నిర్వహించిన రాములోరి నిత్యకళ్యాణం వైభవంగా జరిగింది. వేకువజామునే ఆలయ తలుపులు తెరిచిన అర్చకస్వాములు ముందుగా స్వామి వారికి ఆరాధన, ఆరగింపు జరిపారు. అనంతరం పల్లకీపై ఊరేగింపుగా స్వామివారిని బేడా మండపం వద్దకు తీసుకుని వచ్చారు. అక్కడ స్వామివారిని వేంచేపు చేసి ముందుగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం జరిపారు. అనంతరం స్వామి వారికి భక్తరామదాసు వారు చేయించిన బంగారు ఆభరణాలను ధరింపజేశారు. సాంప్రదాయ బద్ధంగా నిత్యకళ్యాణాన్ని నిర్వహించారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు భారీగా భద్రాచలం తరలి వచ్చారు. స్వామి వారి నిత్యకళ్యాణంలో సైతం భక్తులు పాల్గొన్నారు. స్వామివారి దర్శన అనంతరం భక్తులు పర్ణశాల, పాపికొండలకు తరలి వెళ్ళారు.

## గోటి తలంబ్రాలు సిద్ధం చేస్తున్న భక్తులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



వచ్చే శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణాన్ని పురస్కరించుకుని కళ్యాణం నిమిత్తం గోటి తలంబ్రాలు ఒలిచే కార్యక్రమాన్ని రేగుబల్లి గ్రామస్తులు ప్రారంభించారు. మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో శ్రీకృష్ణాలయంలో ధర్మజాగరణ సంస్థ జిల్లా కో.ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం సారధ్యంలో దళిత హిందూ మాలనాడు రాష్ట్ర నాయకుడు జెట్టి వెంకటరాజు ఆధ్వర్యంలో గోటి తలంబ్రాలు ఒలిచే కార్యక్రమాన్ని గ్రామభక్తులు ప్రారంభించారు. శ్రీ సీతారాముని కళ్యాణం సందర్భంగా గోటి తలంబ్రాలను సిద్ధం చేసి దేవాలయానికి అందించే కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందని గోటి తలంబ్రాలు ఒలిచే భక్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. శ్రీరాముని కళ్యాణ క్రతువులో భాగంగా తలంబ్రాలను రేగుబల్లి గ్రామస్తులు ఆదివారం నుండి సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటరమణ, రాణి, సావిత్రి, రత్నవేణి, ఆదిలక్ష్మి, విపుల, శాంతమ్మ పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులపైనే ఆశలు..!

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సర్పంచులుగా ఐదేళ్లపాటు పనిచేసి ఇటీవలే పదవీకాలం ముగియడంతో ఆ పదవుల నుండి దిగిపోయిన మాజీ సర్పంచులో అత్యధిక శాతం అప్పుల పాలయ్యారు. ఒక ఖమ్మం జిల్లాలోనే మొత్తం పంచాయతీలు 589 ఉన్నాయి. వీటిలో మేజర్ పంచాయతీలు, మైనర్ పంచాయతీలు ఇలా కేటగిరీలు ఉన్నప్పటికీ దాదాపు అన్ని కేటగిరీల్లోని పంచాయతీల్లో సర్పంచులుగా పనిచేసిన వారు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతినెల చిన్న పంచాయతీకి సైతం దాదాపు లక్షన్నర రూపాయల వరకు వచ్చే స్టేట్ ఫైనాన్స్ ఫండ్ దాదాపు 18 నెలల నుంచి ఆగిపోయింది. ఫలితంగా చిన్న పంచాయతీ కూడా సుమారు రూ.27లక్షల మేర అప్పుల్లో కూలిపోయింది. ఇప్పటికే వివిధ స్కీముల కింద మంజూరై నడుస్తున్న పనులకు సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానాలు చేసి ఎంబి చేసినటువంటి వాటికి సంబంధించి ఫండ్స్ రాగానే ఆ డబ్బులు తిరిగి చెల్లిస్తామని ఉన్నతాధికారులు మాజీ సర్పంచ్‌లకు హామీ ఇచ్చారు. కానీ ఆ నిధులు ఎప్పటికీ వస్తాయో అనే ఆందోళనలో మాజీ సర్పంచులు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా తాజాగా ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. జిల్లాలో 589 పంచాయతీలకుగాను ప్రత్యేక అధికారులుగా కేవలం 178 మంది ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. అంటే ఒక్కొక్క ప్రత్యేక అధికారి కొన్ని ప్రాంతాల్లో ఒకటి నుంచి ఐదు పంచాయతీల వరకు తానే ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించాల్సిన పరిస్థితి ఉంది. అలాంటి పరిస్థితిలో మొన్నటి వరకు తమ గ్రామంలో సర్పంచ్‌గా తామిచ్చిన వాగ్దానాల ప్రకారం పనులు చేయించి ఆయా పనులకు సంబంధించి బిల్లులు పై తీర్మానాలు చేసి ఎంపీలు చేసిన విషయంలో ఆ ప్రత్యేక అధికారులు ఎటువంటి పొరపాట్లు లేకుండా సజావుగా వాటిని యథాతథంగా పాస్ చేయించే అవకాశం ఉంది. ఏంబికి సంబంధించి ఎక్కడైనా చిన్న పొరపాటు జరిగిన ఆ బిల్లులు మళ్ళీ పెండింగ్ పడే అవకాశాలు ఉంటాయి. అందుకే తమ హయాంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులన్ని క్లియర్ అయ్యేవరకు తమనే తిరిగి కొనసాగించాలని మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

**-ఈనెల 5న ఇందిరా పార్కు వద్ద మాజీ సర్పంచుల ధర్నా..**

రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సర్పంచులు పేర్కొన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం తమ హయాంలో శక్తి వంచన లేకుండా పనిచేశామని, పనులు చేయించినందునే అనేక లక్షల రూపాయల బిల్లులు పెండింగ్ పడి తాము అప్పుల పాలయ్యామని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికే అన్ని జిల్లాల స్థాయిలో మాజీ సర్పంచులు ఆయా జిల్లా కలెక్టర్లను కలిసి తమ సమస్యలను వారి దృష్టికి తెచ్చినట్లు సర్పంచుల సంఘం నాయకులు పేర్కొన్నారు. మొత్తం మీద సర్పంచ్ పదవి తమకు సంతృప్తిని ఇచ్చిందా లేదా అనేది పక్కన పెడితే మొన్నటి ఐదేళ్ల పదవీకాలం తమకు ఆర్థికంగా అప్పుల్లోకి నెట్టిందనే అభిప్రాయాలు ఎక్కువ మంది సర్పంచుల్లో వ్యక్తం అయ్యాయి.

# ఖమ్మంలో నలుగురు బంగ్లా దేశస్తుల అరెస్టు

(మొదటి పేజీ తరువాయి..)

చెప్పాలని ఆయన నగర పౌరులకు సూచించారు అరెస్ట్ అయిన వారిలో బంగ్లాదేశ్ దేశానికి శ్యాంకుర్ యూనియన్ లోని జనైత జిల్లా మహేష్ పూర్ సబ్ జిల్లా గురుదా పోస్ట్ దకాటియా గ్రామానికి చెందిన నిందితుడు మహమ్మద్ నూర్ నబి అలియాస్ షేక్ నూర్ నబి( 32 ) ఏ 1 గాను రెండవ నిందితుడిగా మహమ్మద్ సాగర్ అలియాస్ బోడ సాగర్ (24 )మూడవ నిందితుడిగా, షేక్ జమీర్ అలియాస్ మహమ్మద్ జమీర్ (30 ) నాలుగవ నిందితుడిగా ,మహమ్మద్ అమినోర్ మండల్ (26 )ఉన్నారని , సిపి తెలిపారు.

మొదటి నిందితుడికి సోదరి, మూడవ నిందితుడికి దూరపు బంధువైన సాగురి ఖాతూన్ అలియాస్ శిల్ప అనే మహిళలు చాలా సంవత్సరాల క్రితం బంగ్లాదేశ్ నుండి అక్రమంగా కలకత్తా , ముంబైకి వచ్చి , బోడ రాములతో కలిసి సహజీవనం చేసి, పనుల కోసం ఖమ్మం వచ్చి శ్రీనివాస నగర్ లో నివాసం ఉండే వారని పేర్కొన్నారు . ఈ క్రమంలో ముందుగా బంగ్లాదేశ్ లో ఉండే సోదరులు అయిన నిందితుడు మహమ్మద్ నూర్ నబి షేక్ నూర్ నబి తర్వాత , నిందితుడు మహమ్మద్ సాగర్ బోడాసాగర్ కొంతకాలం తర్వాత బంధువైన మూడవ నిందితుడు షేక్ జమీర్ మహమ్మద్ జమీర్ కూడా అక్రమంగా భారతదేశంలోకి వచ్చి ఖమ్మం నగరంలో శ్రీనివాస నగర్ లో ఉంటున్న సోదరి ఇంటికి చేరుకున్నారని సిపి పేర్కొన్నారు . మొదటగా ఆధార్ కార్డులు ఇస్తున్న సమయంలో ఖమ్మం వర్తక సంఘ భవనంలో వెళ్లి ఎటువంటి డాక్యుమెంట్లు ఇవ్వకుండా ఆధార్ కార్డును పొందారు . అప్పుడు పేరు మొహమ్మద్ నూర్నబి అయినప్పటికీ, షేక్ నూర్ నబిగా తప్పుగా చూపించి ఆధార్ కార్డు పొందాడని, అదే పద్ధతిలో మిగిలిన ముగ్గురు నిందితులు కూడా ఆధారాలు లేకుండా అక్రమ పద్ధతిలో పాన్ కార్డులు పాస్పోర్ట్ పొంది ఖమ్మంలో ఉంటున్నారని ఆయన తెలిపారు వారిలో కొందరు సెంట్రింగ్ పని చేస్తున్నారని ఇంకొందరు పండ్ల వ్యాపారం వంటివి చేసి భారీ ఆ పిల్లలతో 19 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నారని ఆయన తెలిపారు.

# 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



వైరా, ఫిబ్రవరి04,(ప్రభాతవార్త):

వైరా విక్రమ్ భవన్‌లో ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి యలదండి బాబు, ఏఐటియుసి వైరా మండల అధ్యక్షులు గారపాటి అశోక్, ఐఎన్‌టియుసి వైరా మండల అధ్యక్షులు కందుల అర్జున్‌రావు, వీరబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా 29 చట్టాలని నాలుగు కోడ్‌నసగా మార్చి కార్మిక వర్గానికి ద్రోహం తలపెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. 375 రోజులు రైతులు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ రాజధానిలో పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచినా ఆ రోజు ఇచ్చిన హామీని నేటికి నెరవేర్చకుండగా మరోసారి బిజెపి గెలిపించండని, అచ్చేదిన్ అయేగా అని చెప్పి మాయల పకీర్ల మాటలతో నరేంద్రమోడీ ప్రజలను మోసగించడానికి ప్రజలు, రైతులు కార్మికులు అర్థం చేసుకొని ఎన్నికల్లో బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. నోట్ల రద్దు, జీఎస్టీ అధిక ధరలు, సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోవడం, రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం, కార్మికులకు కనీస వేతనం అమలు చేయకపోవడం, పిఎఫ్ చట్టానికి తూట్లు పొడవడం, రన్ చట్టం తీసుకొచ్చి మోటార్ కార్మిక రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి తీవ్రంగా నష్టం చేసి అన్ని విధానాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశంలో 40కోట్ల మంది కార్మిక వర్గం కనీస అవసరాలకు నోచుకోలేక బ్రతుకు భారమైన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఫిబ్రవరి16న జరిగే దశవ్యాప్తంగా జరిగే సమ్మెలో రైస్ మిల్లు వర్కర్లు, గ్రామపంచాయతీ వర్కర్లు, హమాలీలు, ప్రైవేటు, మోటార్ రంగం, బ్యాంకింగ్ రంగం, పోస్టల్ ఇన్సూరెన్స్ అనేక ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు, రైతులు ఈ పోరాటాన్ని సమ్మెని విజయవంతం చేయడంలో వివిధ రంగాల్లో పనిచేసే కార్మిక వర్గం కీలకపాత్ర పోషించాలని కోరారు. ప్రతి కార్మికుడు, ప్రతి ఉద్యోగి, ప్రతి రైతు, ప్రతి మహిళ, ప్రతి నిరుద్యోగి పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# హస్తం పార్టీలో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్

**- మాజీ సర్పంచ్ బదావత్ అనూషతో పాటు 150 మంది చేరికలు**

**- కండువా కప్పి ఆహ్వానించిన తూము చౌదరి**





లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 4 - (ప్రభాతవార్త):

పంచాయతీల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో స్పెషల్ అధికారులు బాధ్యతలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి ఐదేళ్ల పరిపాలించిన మాజీ సర్పంచ్‌లు మెల్లగా పార్టీని వీడి హస్తం పార్టీలోకి చేరుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా సరే తామే గెలవాలని ఆలోచనతోనే ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ వైపు మాజీలు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపద్యంలో ఆదివారం రాత్రి మండలంలోని చాతకొండ పంచాయతీ సర్పంచ్ బదావత్ అనూష కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తూము చౌదరి సమక్షంలో 150 మందితో కలిసి ఆమె పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి తూము చౌదరి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ విషయంపై మాజీ సర్పంచ్ మాట్లాడుతూ... పంచాయతీ ప్రజల అభీష్టం మేరకే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, పంచాయతీ అభివృద్ది కోసం తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానని అన్నారు.

## నేరాలు-దారుణాలు

## ధ్వజస్థంభానికి పూజలు



వైరా, ఫిబ్రవరి04,(ప్రభాతవార్త):

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలో త్వరలో ఏర్పాటు చేసిన నూతన భక్తాంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించి తీసుకొచ్చిన ధ్వజస్థంభాన్ని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. కంటైనర్‌లో భారీ ధ్వజస్థంభాన్ని దేవుని విగ్రహాలు గ్రామానికి తీసుకురావడంతో గ్రామ ప్రజలు, మహిళలు పెద్దఎత్తున ధ్వజస్థంభం తీసుకొచ్చిన కంటైనర్ వద్దకు వెళ్లి కొత్తగా ఏర్పాటు చేయనున్న ధ్వజస్థంభానికి పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున హారతులు పట్టారు. ఫిబ్రవరి19వ తేదీన ఆంజనేయస్వామి దేవాలయం ప్రతిష్ట, నాగుశిల బొడ్రాయి ప్రతిష్ట, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జరగనున్నాయని , వైరా పరిసర ప్రాంత గ్రామ ప్రజలు ఆరోజు కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని దేవాలయ అర్చకులు, ఆలయ నిర్మాణ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు, ఇంగువ ఆంజనేయశర్మ, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 6న పట్టుబడిన వాహనాలకు వేలం పాట

కారేపలి, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త :



మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 6న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ జూలీ ఫికర్ ఆదివారం తెలిపారు. ఈ సందర్బంగా ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... వేలం పాటలో ఎవరైనా పాల్గొనవచ్చని, అయితే పాల్గొనేవారు కొంత పైకం డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు.

## మేడారంలో మొక్కులు చెల్లించుకున్న వైరా ఎమ్మెల్యే



కారేపల్లి,ఫిబ్రవరి 4,, (ప్రభాతవార్త :

వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఆదివారం మేడారంలో శ్రీ సమ్మక్క, సారలమ్మలను దర్శించుకుని గద్దెల వద్ద మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ నరేందర్, బానోత్ రామ్మూర్తి నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, గుళ్ళ జగన్నాథం, ధరావత్ భద్రునాయక్, మేదరి రాజా, భూక్యా బాలు, వాంకుడోత్ రవి, దేశయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె ప్రజానీకానికి దిక్సూచి కావాలి



కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - (ప్రభాతవార్త):

ఈ నెల 16వ తేదీన కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరిగే సమ్మె ప్రజానీకానికి దిక్సూచి కావాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారిలు అన్నారు. స్థానిక మంచికంటి భవన్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ద్వారా మోటార్ సైకిల్ పంపిణీ చేపడతామని వాగ్దానం చేసి అమలు చేయలేదని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మోటార్ సైకిళ్లను పంపిణి పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డులో ఉన్న డబ్బును కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలని కోరారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ, పిట్టల అర్జున్, నబీ, దొడ్డా రవి, సత్య, శ్రీను పాల్గొన్నారు.




## కీచక ఉపాధ్యాయుడిని వెంటనే అరెస్టు చేయాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 4 - (ప్రభాతవార్త):

కీచక ఉపాధ్యాయుడిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ డిమాండ్ చేశారు. ఇల్లెందు సింగరేణి ఉన్నత పాఠశాలలో గత వారం రోజుల క్రితం విద్యార్థినులను వేదించిన విషయంలో అక్కడి తెలుగు టీచర్ అయినటువంటి వీరన్నను గోలేటికి సింగరేణి ఎడ్యుకేషన్ జీఎం బదిలీ చేసి చేతులు దులుపుకున్నారని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థినులకు శారీరకంగా, మానసికంగా వేదించిన ఉపాధ్యాయుడిపై పోక్సో చట్టం కింద కేసు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## సింగరేణిలో రాజకీయజోక్యాన్ని ప్రోత్సహిస్తుంది యాజమాన్యమే

కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - (ప్రభాతవార్త):



గత ప్రభుత్వ హయాంలో రాజకీయ జోక్యాన్ని అరికట్టకుండా ప్రోత్సహించిన యాజమాన్యం ప్రస్తుతం ప్రభుత్వానికి కూడా ఊడిగం చేసి మెప్పు పొందే ప్రయత్నాలు ప్రారంభించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్‌రావు ఆరోపించారు. మండల పరిధిలోని రుద్రంపూర్ యూనియన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న వారసత్వ ఉద్యోగాలను వెంటనే మంజూరు చేయాలని, ఒక్కరోజు విధులు నిర్వహించి నిలిపివేసిన జూనియర్ అసిస్టెంట్‌లను వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, గట్టయ్య, రాములు, మురాద్, హుమాయూన్, సందెబోయిన శ్రీనివాస్, రవిలు పాల్గొన్నారు.




# క్రీడాకారులకు వరం.. స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం

**-పోలీసు శాఖ ఆధ్వర్యంలో ములకపాడులో నిర్మాణ తుది దశకు చేరుకున్న స్పోర్ట్ కాంప్లెక్స్**

**-సుమారు రూ.2కోట్ల నిధులతో కాంప్లెక్స్ నిర్మాణం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఏజెన్సీ లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యువత క్రీడల్లో రాణించేందుకు పోలీసు శాఖ తన వంతు సహాయ సహకారాలను అందిస్తుంది. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం వద్ద సుమారు రూ. 2కోట్ల నిధులతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టింది. 9 ఎకరాల ప్రభుత్వ స్థలంలో జరుగుతున్న ఈ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఏజెన్సీలోని ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారు. కానీ వారిలోని క్రీడా ప్రతిభను వెతికి తీసేందుకు సరైన క్రీడామైదానం, ప్రోత్సాహం లేక ప్రతిభ మరుగున పడుతుంది. ఏజెన్సీలోని యువతకు క్రీడల్లో ప్రోత్సహించేందుకు పోలీసు శాఖ చేపట్టే పోస్ట్ కాంప్లెక్స్ క్రీడాకారులకు ఒక వరం అని చెప్పవచ్చు. 14ల మీటర్ల ట్రాక్‌తో ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని వివిధ రకాల అథ్లెటిక్స్ క్రీడలు ఆడుకునేందుకు యువ క్రీడాకారులకు, క్రీడాకారులకు వీలుగా ఈ నిర్మాణం చేపట్టారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో టేబుల్ టెన్నిస్, షెటిల్ బ్యాట్‌మెంటెన్, లాంగ్ జంప్, రన్నింగ్, తదితర క్రీడల్లో పాల్గొనేందుకు వీలుగా క్రీడామైదానాన్ని సిద్ధం చేస్తున్నారు. ఇండోర్ కోర్ట్ కూడా ఈ నిర్మాణంలో భాగంగా ఉంది. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఇటీవల పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు ముగింపు కార్యక్రమానికి ములకపాడు గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. కొన్ని రోజుల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి అవుతుందని, ఏజెన్సీలోని క్రీడాకారులకు ఈ కాంప్లెక్స్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. జిల్లా హెడ్ క్వార్టర్‌లో కూడా ఇటువంటి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లేదని, ఏజెన్సీ క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ దుమ్ముగూడెం మండలంలోని నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎంతోమంది యువత క్రీడల్లో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఈ క్రీడామైదానం, స్పోర్ట్ కాంప్లెక్స్ ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఏజెన్సీ ప్రాంతంలోని దుమ్ముగూడెం మండలంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి అయితే ఏజెన్సీలోని యువత తమ నైపుణ్యం పెంపొందించుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుంది.



## సెల్‌ఫోన్స్ మెకానిక్ నూతన కమిటీ ఎన్నిక

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*




సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో భద్రాద్రి సెల్ఫోన్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్త ప్యానల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా యర్రంశెట్టి పరుశరామ్ నాయుడు, సెక్రటరీగా తుపాకుల మహేష్, ట్రెజరర్‌గా బీరక గణేష్, గౌరవ అధ్యక్షులుగా రమేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా పెనుబల్లి రాజు, లీగల్ అడ్వైజర్‌గా అంబికా సురేష్‌ని ఎన్నుకున్నారు. సెల్ఫోన్ రిపేరింగ్ మీద ఆధారపడి జీవిస్తున్న మనమందరం ఒక నిర్ణయంతో ఒక మాట మీద ఉండాలని, మన సమస్యలన్నీ పరిష్కరించే దిశగా మేము ఈ అసోసియేషన్‌ని నడిపిస్తామని అధ్యక్షుడు పరశురామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాకీర్, దుర్గాప్రసాద్, హర్షా రెడ్డి, సాయి, లక్ష్మణ్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.


## మండలంలో పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

**-సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళిన ప్రజలు**

**-సానుకూలంగా స్పందించిన పాయం**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

పారిశ్రామిక వాడ సారపాకలోన పలు కాలనీలలో పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం విస్తృతంగా పర్యటించారు. సారపాకలోని భాస్కర్‌నగర్, మసీదర్‌రోడ్డు తదితర కాలనీల్లో ఆయన పర్యటించారు. ఈ పర్యటనకు వచ్చిన ఆయనకు ప్రజలు పలు సమస్యలను విన్నవించారు. భాస్కర్‌నగర్‌లో డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ వద్ద ప్రజలు వీధిలైట్లు, సైడ్ డ్రైన్‌లు, సీసీ రోడ్డు, మంచినీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అక్కడే ఉన్న ఈవోను పిలిచి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా గాంధీనగర్‌కు చెందిన డయాలసిస్ పేషెంట్ కొప్పుల నాగేశ్వరరావు నివాసానికి వెళ్ళి ఆయనను పరామర్శించారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. తొలుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సుందరయ్యానగర్‌లోని సాయిబాబా ఆలయానికి వెళ్ళి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను కలిసి అఖిలపక్షం నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మొరంపల్లి బంజరలో పార్టీ జెండా దిమ్మె ప్రారంభించి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో కంది మహేష్, పీఆర్ఏఈ వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, నాయకులు బెల్లంకొండ వాసుదేవరావు, మహిమూద్‌ఖాన్, మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బెల్లకొండ ప్రసాద్, అఖిలపక్షం నాయకులు తాళ్లూరి జగదీశ్వరరావు, కనకమేడల హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధిగ్రస్తుడు రక్తదానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*

భద్రాచల పట్టణంలోని మెడిలైఫ్ హాస్పిటల్‌లో 75 సంవత్సరాలు వయసు కలిగిన పి.మల్లేష్ అనే పేషెంట్ రక్తకణాల సంఖ్య 30వేలకు పడిపోయి చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఎమర్జెన్సీగా రక్త కణాలు ఎక్కించాలని చెప్పడంతో రక్త కణాల కోసం ట్రస్టును ఆశ్రయించగా వెంటనే స్పందించి ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు 39వ సారి వనమా నవీన్ కుమార్ ద్వారా స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు ఓ పాజిటివ్ బ్లడ్‌ను రక్తదానం చేయించి పేషెంట్‌ను ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్ట్ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెండు ఇసుక ట్రాక్టరుల పట్టివేత

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను ఆదివారం బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్‌కుమార్ పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. సారపాకలో బ్రిడ్జి కింద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న విషయం తెలుసుకున్న ఎస్ఐ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని ఆయన హెచ్చరించారు.

## హై కోర్టు న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్‌లను కలిసిన జైలర్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేష్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలలను భద్రాచలం ప్రత్యేక జైలు సూపరింటెం డెంట్ ఉపేందర్ ఆదివారం సారపాకలోని ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.

## సీపీయం ఆధ్వర్యంలో పాయంకు సన్మానం

*సారపాక ప్రభాతవార్త:*



ఆదివారం పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సారపాక ప్రాంతంలో పర్యటన సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సుందరయ్య నగరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేస్తూ సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పూలదండ వేస్తూ శాలువా గప్పి సన్మానించారు. అదేవిధంగా సుందరయ్య నగరంలో మిషన్ భగీరథ మంచినీరు పైపులు ఇంత మట్టికి వేయలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్‌కే.అబీద, నాగమణి, రజిని, లక్ష్మి, చంద్ర, శ్రీదేవి, చందర్‌రావు, అక్బర్, ధర్మ, వేణు, నాగయ్య, కుమారి, గారె రవణ, సీత, నిలోఫర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో అన్నవరం దేవస్థానం ఈవో

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం అన్నవరం దేవస్థాన కార్యనిర్వహణాధి కారి శ్రీరామచంద్ర మోహన్ దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణంలో శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# సర్పంచ్‌లను, కాంట్రాక్టర్లను అప్పుల పాలు చేసిన గత ప్రభుత్వం


## మాజీ ఎమ్మెల్యే సండ్రపై మండి పడ్డ కాంగ్రెస్ శ్రేణులు



*సత్తుపల్లి, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలో గొప్పలకోసం పోయి కోట్లాది రూపాయల విలువైన పనులు శంకుస్థాపనలు చేయించి గ్రామ సర్పంచ్‌లను, కాంట్రాక్టర్లను అప్పుల పాలు చేసి రోడ్డున ప డేసిన చరిత్ర గత ప్రభుత్వానిదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాకముందే ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌పై మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం తల్లాడ, పెనుబల్లి ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో చేసిన అసత్య ప్రచారాలపై సత్తుపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో ఆయనపై మండి పడ్డారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలపై మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీరు పట్ల ఆమె విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి వర్యుల సహాయ, సహకారాలతో నియోజకవర్గంలో రూ. 75 కోట్లతో గ్రామాల్లో మరియు పట్టణాల్లో ఎన్నో అభివృద్ధి పనులు ప్రారంభ దశలో ఉన్నాయని వారు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వ డబ్బులు లేకుండానే నియోజకవర్గంలోని గ్రామాల్లో వందలాది అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రజలను మరియు కాంట్రాక్టర్లను మోసం చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే సండ్రకే దక్కుతుందని వారు విమర్శించారు. గతంలో కాంట్రాక్టర్ల నుండి లక్షల లక్షలు వసూళ్లు చేశారని, గత ప్రభుత్వంలో సర్పంచ్‌లు, కాంట్రాక్టర్లు డబ్బుల కోసం ఆఫీస్‌ల చుట్టూ తిరిగినా డబ్బులు ఇవ్వక పోవడంతో ఆస్తులు అమ్ముకొని రోడ్డున పడ్డ కుటుంబాలు ఎన్నో ఉన్నాయని వారు అన్నారు. ప్రజలపై, నాయకులపై అన్యాయంగా, అక్రమంగా కేసులు పెట్టి ఎంతో మందిని ఎన్నో ఇబ్బందులు పెట్టిన ఘనత మాజీ ఎమ్మెల్యే సండ్రదేనని వారు ఆరోపించారు. గత 15 సంవత్సరాలుగా నియోజకవర్గంలో ప్రజలను అభివృద్ధి మంత్రంతో మోసం చేశారే తప్ప ఎక్కడా ఏ అభివృద్ధి చేసిన దాఖలాల్లేవని, గతంలో తెలుగుదేశం పార్టీ తరుపున మూడు దఫాలుగా తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిపిస్తే గెలిచిన తరువాత తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులను పక్కన పెట్టి స్వలాభం కోసం అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరి నమ్మిన ఆయా పార్టీల నాయకులను మోసం చేశాడని, దానికి ఫలితంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో సండ్రను చిత్తుగా ఓడించడం జరిగిందని వారు అన్నారు.

దిక్కు తోచని స్థితిలో ఎమ్మెల్యే రాఘమయి మరియు కాంగ్రెస్‌నాయకులపై మాజీ ఎమ్మెల్యే సండ్ర చేస్తున్న అసత్య, బూటకపు ప్రచారాలు మానుకోవాలని, ఆయన గతంలో చేసిన అవినీతి, అక్రమాలు తాము రుజువు చేయడానికి సిద్దంగా ఉన్నామని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, సత్తుపల్లి, వేంసూరు మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, పి. చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, వంకాయల పాటి వెంకటేశ్వర రావు, బండి గురునాథ రెడ్డి, ఉడతనేని అప్పారావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, దొడ్డా శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, పసుమర్తి చందర్రావు, చీకటి రామరావు, అట్లూరి సత్యనారాయణరెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, చిన్న స్వామి, ఐదు మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## పశు వైద్య శిబిరం విజయవంతం



*ఎర్రుపాలెం,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*

జాతీయ సేవా పథకంలో భాగంగా పశువైద్య కళాశాల రాజేంద్రనగర్, పశుసంవర్ధక శాఖ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఎర్రుపాలెం, బోనకల్ మండలాల్లో నిర్వహించిన పశువైద్య శిబిరాలు విజయవంతమైయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీటీసీ కృష్ణారావు, పశువైద్య కళాశాల ప్రిన్సిపల్ డా॥ ఉదయ్‌కుమార్‌లు ఆదివారం ప్రారంభించారు. ఎంపీటీసీ కృష్ణారావు మాట్లాడుతూ.... పశువైద్య విశ్వవిద్యాలయం ప్రొపెసర్ల ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ శిబిరాల్లో 140 పశువులకు ఎద పరీక్షలు, 45పశువుల అనారోగ్య సమస్యలకి చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 130 పశువులకు నట్టల నివారణ మందులు తాగించినట్లు సమ్మా సంచాలకులు డా॥ ప్రదీప్‌కుమార్, పశువైద్యాధికారులు డా॥ వంశీ, డా॥ కృష్ణరెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, పశువైద్య కళాశాల శాస్త్రవేత్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు విజయవంతం

*బోనకల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*

గత మూడున్నరేండ్లుగా మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని మేఘశ్రీ హస్పిటల్ ప్రముఖ జనరల్ వైద్యులు టి.పవన్ కుమార్ కొనియాడారు. మండల కేంద్రంలోని మేఘశ్రీ హస్పిటల్ లో ప్రతినెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ సిపిఐ నాయకులు అమరజీవి తూముప్రకాశరావు పేదలకు, బడుగు, బలహీన వర్గాల కోసం తన ప్రాణాన్ని సైతం ఆర్పించారన్నారు. ప్రకాశరావు కుటుంబీకులు, మండల కమ్యూనిస్టు పార్టీ ఆయన ఆశయాలను కొనసాగించడం గొప్ప విషయమన్నారు. మంచి సదృశ్యంతో బిపి,షుగర్, కంటిక్యాంపును రూపొందించి పేద, మధ్యతరగతి వారికి మెరుగైన వైద్య పరీక్షలు, మందులు పంపిణి



చేస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. కోవిడ్ మహమ్మారి ఆరోగ్యవంతులను కూడా బిపి,షుగర్, పక్షవాతం తదితర అనారోగ్య బాధితులను చేసిందన్నారు. అనియంత్రిత మధుమేహంతో ప్రమాదకర గుండె, పక్షవాతం, కిడ్నీ వ్యాధులు సంభవించి తీవ్ర అనారోగ్య పాలు చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతపై అప్రమత్తంగా బిపి, షుగర్‌ను అదుపులో ఉంచుకోవాలని సూచించారు. వీటిలో ఎక్కువగా వయస్సుతో సంబంధం లేకుండా బిపి, షుగర్ సమస్యలు అత్యధిక మందిని వేధిస్తున్నాయన్నారు. ఈ మందులు ఖర్చు నెల రూ. వెయ్యి నుంచి ఐదువేల పైగా ఉంటుందని , ఈ ఖర్చును సామాన్య ప్రజలు భరించలేకున్నారన్నారు. ఈ నేపథ్యంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ బిపి,షుగర్ ప్రత్యేక క్యాంపును నిర్వహిస్తూ మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. ఈ క్యాంపులో ప్రముఖ జనరల్ వైద్యనిపుణులు టి.పవన్ కుమార్, డి.సాయికుమార్‌లు వైద్య సేవలు అందించారు. కంటి వైద్యులు సూతగాని శ్రీకాంత్ కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లను పంపిణీ చేశారు. అనంతరం క్యాంపులో 100 మంది రోగులకు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్, ఆర్ఎంపిడబ్ల్యుఎ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు చేతులు మీదుగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాథ్, క్యాంపు సహాయకులు, యంగల గిరి, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ. లక్ష విరాళం



*ఎర్రుపాలెం,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*

శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం, జమలాపురం నందు భక్తుల రద్దీ సాధారణంగా ఉన్నది. నేటి నిత్యార్చనలు, పూజలు, భక్తకళ్యాణం అన్ని యధావిధిగా నిర్వహించారు. ఆదివారం గుంటూరు వాస్తవ్యులు మాచవరపు గౌరీశంకరి శ్రీవారి నిత్యాన్నదాన పథకంనకు రూ. లక్ష విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ, వారికి స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి, శేష వస్త్రములు, ప్రసాదములతో వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ సూపరింటెండెంట్ విజయకుమారి దాతకు విరాళం రశీదు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

## యుటిఎఫ్ జిల్లా సమావేశాలు ప్రారంభం

*బోనకల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*





నేలకొండపల్లిలో ఆదివారం జరిగిన టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశాలకు బోనకల్ మండల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి అనేక తీర్మానాలు ఈ సమావేశాల్లో చేశారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి చేయవలసిన అనేక కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి వి.రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని, కేజీబివి ఉపాధ్యాయులకు మినిమం బేసిక్‌పే ఇవ్వాలని గురుకుల ఉపాధ్యాయులకు పార్టీ స్కేల్స్‌ను ఇవ్వాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ వినతి పత్రాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్సీలు మరియు సంఘాలతో చర్చించి త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దాబాబు, మండలాధ్యక్షులు బి.ప్రీతమ్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, సౌభాగ్యలక్ష్మి, కె.రమేష్, పి.గోపాలరావు, ఎంసిఆర్ చంద్రప్రసాద్, టి.లక్ష్మి, ఎ.పుల్లారావు, సిహెచ్.కోటేశ్వరరావు, నాగమహేష్, మోహన్‌రావు, మురళీ, చిన్న రంగారావు, పి.నర్సింహారావు, తదితరులు పాలొన్నారు.

## చింతకాని ప్రెస్‌క్లబ్ ఎన్నిక

*చింతకాని, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*



చింతకాని మండల ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా లింగం రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా గార్లపాటి రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం చింతకాని మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజేయు) చింతకాని మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా లింగం రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా గార్లపాటి రమేష్, కోశాధికారిగా వజ్రాల వెంకట కృష్ణాచారి, ఉపాధ్యక్షులుగా పెరిక నందుతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని మండల అధికారులు పలు పార్టీ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లింగం రాంబాబు (మెట్రో ఈవినింగ్), గార్లపాటి రమేష్ (వార్త), అలవాల వెంకటనర్సయ్య (సూర్య), నందు (మనతెలంగాణ), ప్రవీణ్ (జనంసాక్షి), వెంకట కృష్ణాచారి (ఆంధ్రప్రభ), నరేష్ (ప్రజాపక్షం) తదితరులు పాల్గొన్నారు.




## క్రికెట్ కామెంట్రీగా సత్తా చాటుకుంటున్న సాయిపవన్

**- రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం**
**- అనతి కాలంలోనే అందరి మన్ననలు పొందుకుంటున్న జిల్లావాసి**





*కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*
గత పదేళ్లుగా భద్రాద్రి కొత్తగూడెం వాసి అయిన సాయిపవన్ క్రికెట్ టోర్నమెంట్‌లో యాంకరింగ్ చేస్తున్నారు. అనతి కాలంలోనే అందరి మన్ననలు పొందుకుంటూ జిల్లా ఖ్యాతిని రాష్ట్రవ్యాప్తంగా ఇనుమడింపజేస్తున్నారు. క్రికెట్ టోర్నమెంట్‌లు ఎక్కడ జరుగుతున్నా కానీ అక్కడ అందరినీ ఉర్రూతలూగిస్తూ.. ఎప్పటికప్పుడు కామెంట్రీ ఇస్తూ అసలు అక్కడ ఏం జరుగుతుంది.. తర్వాత ఏం జరుగుతుంది.. అంటూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ప్రేక్షకుల మదిని సైతం తనవైపు తిప్పుంటున్న సాయిపవన్ అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు సైబరాబాద్‌లో జరిగిన పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో భాగంగా జరిగిన క్రికెట్ పోటీల్లో ఆయన వ్యాఖ్యాతగా పాల్గొన్నారు. ఆయన ఇచ్చిన కామెంట్రీకి పోలీసు అధికారులు అందరూ ఫిదా అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ రవిగుప్తా చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుఅన్నరు. సాయిపవన్‌ను అభినందిస్తూ అవార్డు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ పాల్గొన్నారు. జిల్లాకు చెందిన యువకుడు సాయిపవన్ డీజీపీ చేతుల మీదుగా అవార్డును అందుకున్న సందర్భంగా జిల్లాకు చెందిన క్రీడాకారులు, క్రీడాసంఘాల ప్రతినిధులు అభినందిస్తున్నారు.

## తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు



*చంద్రుగొండ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*
రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు చంద్రుగొండలో ఆదివారం ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి కార్యక్రమంలో సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భోజ్యానాయక్, కృష్ణారెడ్డి, ఉప్పతల ఏడుకొండలు, దారం గోవిందరెడ్డి, ఎస్కే మురాద్ సాబ్, టి.సురేష్, దాసరి రామారావు, మాజీ సర్పంచ్ రుక్మిణి పాల్గొన్నారు.

## మున్నూరుకాపులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి



*చంద్రుగొండ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*
మున్నూరుకాపు కులస్తులకు ప్రభుత్వం బీసీ కార్పోరేసన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని మండల సంఘం అధ్యక్ష, కార్యదర్శి రామిశెట్టి సైదయ్య, వెలగల మధు కోరారు. ఆదివారం గ్రామశాఖ ఆధ్వర్యంలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మున్నూరు కాపులు అందరం సమిష్టిగా కలిసిమెలిసి ఉండాలని అన్నారు. అదే విధంగా కులంలో పేదవారిని అన్ని విధాలా ఆదుకోవాలని, కులంలో ఎవరైనా మరణిస్తే అందరం కలిసికట్టుగా అండగా ఉండాలని అన్నారు. సంఘం బలోపేతం కోసం ప్రతీ ఒకనకరూ కష్టపడి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంకా నరసింహారావు, రాము, అంచె కృష్ణ, లక్ష్మీపతి, గంగారపు సత్యనారాయణ, బుసా శ్రీను, శాసనాల రామకృష్ణ, మనోజ్ నాయుడు, మక్కా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాల్గో తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి





*చుంచుపల్లి, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*
పంచాయతీరాజ్ నాల్గో తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా అద్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆ సంఘం ఉద్యోగుల సర్వసభ్య సమావేశాన్ని జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రమోషన్లు లేక ఒక్కటే క్యాడర్‌లో 20 ఏళ్లుగా గడపటం బాధాకరమని అన్నారు. మనతో అపాయింట్ అయిన మిగతా విపార్ట్‌మెంట్‌లోని వారు గెజిటెడ్ హోదాలో పనిచేస్తుంటే బాధకలుగుతోందని, ఈ విషయం ప్రభుత్వం గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## భళా... ఆడబిడ్డ...- తండ్రి మాట తప్పని తనయ

**- ప్రభుత్వ ఉద్యోగం పొందిన పేదింటి బిడ్డ**



*చంద్రుగొండ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*
ఎక్కడమ్మా నువ్వు లేనిది.. ఏమిటి నువ్వు సాధించలేనిది... అన్న మాట తెలుగు పాటల రచయిత మాటలు అక్షరాలా సత్యమని చాటి చెప్పింది ఈ ఆడబిడ్డ... పేదరికం చదువుకు శాపం కాదని కష్టపడితే ఎవరెస్టు శిఖరాలైనా ఎక్కవొచ్చని నిరూపించింది... విధి వెక్కిరించినా... కుటుంబ పెద్ద చేవిడిచినా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగింది... నాన్న ఆకాంక్షలను నెరవేర్చి ఈ పేదింటి ఆడబిడ్డ నర్సింగ్ ఆఫీసర్ అయింది. ఎవరా... ఆడబిడ్డ... ఏమిటా సక్సెస్ రహస్యమని మీరు కూడా తెలుసుకోవాలని అనుకుంటే ఇదిగో ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం చదవండి...

**- కన్నతండ్రి ఆశయం నెరవేర్చి...**

ప్రభుత్వ కొలువు సాధించిన ధీనుక కడు పేదరికంలోను చదివి పేదరికం అనేది చదువుకు అడ్డు కాదని నిరూపించి తండ్రి ఆశయం నెరవేర్చింది. చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామానికి చెందిన నల్లగొర్ల శంకర్ (లేటు) విజయకు ఇద్దరు అమ్మాయిలు. ఒక అబ్బాయి ఉన్నారు. శంకర్ ఆటో డ్రూఐవర్‌గా కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శంకర్ ఆటో డ్రైవర్ అయినా తన ఆశయం మాత్రం గొప్పది.. తన ఇంట్లో ఒక్కరికైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఆశతో రాత్రింబవళ్లు ఆటో నడుపుతూ ముగ్గురిని చదివిస్తున్నాడు. పిల్లలకు మాత్రం ఒక్కటే చెప్పేది ఎలాగైనా మీలో ఒక్కరైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే అదే నా ఆశయం అంటూ పిల్లలకు చెప్పేవాడు. హ్యాపీగా సాగుతున్న ఆ కుటుంబంలో 2009లో అనుకోని సంఘటన చోటు చేసుకుంది. ఆటో యాక్సిడెంట్‌లో శంకర్ తన కాలుని కోల్పోయాడు. దీంతో కుటుంబ భారం మరింత ఎక్కువైంది. అయినా శంకర్ ఆత్మస్థైర్యం మాత్రం తగ్గలేదు. కొన్ని సంవత్సరాలు ఇంటికే పరిమితమైన శంకర్ కుటుంబం పేదరికంలో కొట్టుమిట్టాడుతుందని, చివరకు కుటుంబ సభ్లుకు మూడు పూటలా అన్నం కూడా పెట్టలేని దయనీయ స్థితిలో కుటుంబాన్ని చూసిన శంకర్ ఇంట్లోనే సైకిల్ షాపు పెట్టుకొని సైకిండ్లకు పంచర్లు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. తన ముగ్గురు పిల్లలను చదివిస్తున్నారు. వారు సైతం చదువులకు పేదరికం అడ్డుకాదంటూ చదువులో మంచిగా రాణిస్తున్నారు. ఇంతలో ఆ కుటుంబంలో విధి ఆడిన నాటకంలో ఇంటి యజమాని అయిన శంకర్ 2017లో గుండెపోటుతో మృతి చెందాడు. అప్పటికే పెద్ద అమ్మాయి డిగ్రీ, అబ్బాయి ఐటీఐ, దీనుక ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఆ కుటుంబ పరిస్థితి చెప్పనక్కర్లేదు. ఆ కుటుంబ భారం అంతా అన్న రాజేష్ భుజాలపై పడటంతో చదువు మానేశాడు. తమ తండ్రి ఆశయం ఎలాగైనా నెరవేర్చాలని అన్న రాజేష్, అక్క రమ, బావ శ్రీను సహకారంతో దినుక హైదరాబాద్‌లో బీఎస్సీ నర్సింగ్‌లో చేర్పించడంతో దీనుక మరింత పట్టుదలతో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించింది. గత ఏడాది ఆగస్టులో జరిగిన పరీక్షలో రాసిన ధీనుక డిసెంబర్ 28న వెలువడిన పరీక్షల ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి నర్సింగ్ ఆఫీసర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించింది. జనవరి 31న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నారు. ఈ నెల 6వ తేదీన జిల్లాలో నర్సింగ్ ఆఫీసర్‌గా విధుల్లో చేరబోతున్నట్లు దినుక ప్రభతవార్తకు తెలిపారు.

**- నాన్న ఆశయం నెరవేర్చిన ధినుక**

మా నాన్న ఆశయం ప్రభుత్వ ఉదోనయగం సాధించాలి... నాన్నకి నేనిచ్చే గౌరవం ఇదే అంటూ మా నాన్న కలకనే వారు... మా ఇంట్లో ప్రభుత్వ ఉదోనయగి ఉన్నారు అంటూ చెప్పుకోవాలంటూ నాన్న ఈ కోరికను ఎలాగైనా మీరు నెరవేర్చాలని ఎప్పుడు





చెప్పేవారు. పేదరికంలో ఉన్న ఆటో నడుపుకుంటూ మమ్మల్ని మంచిగా చదివించారు. ఆయన ఆశయం నెరవేర్చాలని కష్టపడి చదువుతున్న ఇంతలో నాన్న మృతి చెందడంతో అన్నయ్య, అక్క, బావ సహకారంతో నన్ను చదివించారు. బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న సమయంలో నాకు మ్యారేజ్ అయింది. నాకు చిన్న పాప ఉంది. పరీక్ష దగనగర పడుతున్న సమయంలో ఒక పక్క నాన్న ఆశయం, మరో పక్క చిన్న పాప అయినా నా భర్త పాపని చూసుకోవడం చదువుకు తను కూడా సహకరించడంతో ఈ ప్రభుత్వ ఉద్యోగం సాధించి మా నాన్న ఆశయం నెరవేర్చిన తృప్తి ఉంది. మా నాన్న కళ్లముందు లేకపోయినా తన ఆశయం నెరవేర్చిన దీనుక డాటర్ ఆఫ్ శంకర్ అంటూ బావోద్వేగానికి లోనయ్యారు. దీనుక ప్రభుత్వ కొలువు సాధించిన తీరును చూస్తే పేదరికం చదువుకు అడ్డు కాదని అంటూ తండ్రి ఆశయం నెరవేర్చిన తొలి తనయ దీనుకను మన మందరం అభినందించాల్సిందే.

## 9 పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం

*చందుర్తి, ప్రభాతవార్త.*
రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టులో ఫోక్సో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకమైన పెంట శ్రీనివాస్‌నుఎ బాల్య మిత్రులు ఆదివారం చందుర్తి ప్రభుత్వ పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తన బాల్య మిత్రులు తనకు సన్మానం చేయడం అభినందనీయమని అన్నారు. వృత్తిలో భాగంగా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భిస్తున్నానని అన్నారు. ప్రజల సమస్యల



కోసం తనవంతుగా ఎప్పటికప్పుడు కృషి చేస్తానని అన్నారు.

## గురుకులంలో ప్రవేశానికి రాత పరీక్ష



**పాల్వంచ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశానికి ఆదివారంజరిగిన సీఓఈ సెట్ ప్రశాంతంగా జరిగింది. జిల్లాలోని అన్నపురెడ్డిపల్లి, పాల్వంచ దమ్మపేట, పాల్వంచ బాలికలు, ములకలపల్లి, మణుగూరు, భద్రాచలం బాలికలు, ఇల్లెందు కళాశాల సెంటర్లలో నిర్వహించారు. 2611 మంది విద్యార్థులకు గాను 2509 మంది పరీక్ష రాయగా 102 మంది గైర్హాజరయ్యారు. ఆర్సీవో ప్రత్యూష, డీసీవో డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పై రాములు పరీక్షలను పర్యవేక్షించారు.

## పెద్దమ్మగుడిలో భక్తుల సందడి



**పాల్వంచ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:** పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి గుడిలో భక్తులు ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో పోటెత్తింది. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి హైదరాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, గౌతంపూర్, సుజాతనగర్, మణుగూరు, భద్రాచలం, బూర్గంపాడు, చంద్రుగొండ, సత్తుపల్లి నుంచి పక్కల జిల్లాల నుంచిభక్తులు పాలొనగని అన్నప్రాసనన్నలు, వాహనపూజలు, తలనీలాలు అమ్మవారికి చీరెలు, ఒడిబియ్యం, బోనాలు సమర్పించారు. ఆలయ ఈవో రజినికుమారి, దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, చింతా నాగరాజు, బండి చిన వెంకటేశ్వర్లు, గంధం వెంగళరావు, మాలోత్ సువాలి పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

**కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:** ఈ నెల 5వ తేదీన సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని, జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని అన్నారు. జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులను అందజేసేందుకు వస్తారని అన్నారు.

## రజాక్‌ను సన్మానించిన వాకర్లు, క్రీడాకారులు



**కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:** రుద్రంపూర్, గౌతంపూర్‌లో సింగరేణి కంపెనీ సహాయ సహకారాలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా సువిశాలమైన ప్రదేశంలో రూపుదిద్దుకున్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్టేడియంలో వాకర్స్, క్రీడాకారుల ఆధ్వర్యంలో స్టేడియంలో ఎండీ రజాక్‌ను ఘనంగా సన్మానించారు. స్టేడియం ఏర్పాటులో మన సీఎండీ బలరాం సార్, అందరూ డైరెక్టర్లు, ఏరియా జీఎంలు రమణమూర్తి, నర్సింహారావు, జక్కం రమేష్, పాలెంరాజు, పీవీకే5 గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, యూనియన్ ఉపాధ్యక్షుడు హోదాలో అరకొర సౌకర్యాలతో ఉన్న గ్రౌండ్‌ను అభివృద్ధి చేయాలని వినతి పత్రాలు ఇచ్చానని, వెంటనే వాటిని ఆమోదించి ఈ స్టేడియం ఇంత చక్కగా ఏర్పాటు కావడానికి వారు ఎంతో సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, గోపాల్, గౌతమ్, రాజేశ్వరరావు, చిలక రాజయ్య, హనోక్ రాజు, బాబన్న, ఆరె నాగభూషణం, చంద్రయ్య, కొప్పుల కుమార్, రమణ, దిల్దార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి కల్యాణంలో కొత్వాల దంపతులు



**పాల్వంచ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:** కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో శనివారం రాత్రి జరిగిన వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం, పుష్పయాగంలో డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు హాజరయ్యారు. కల్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని త్రిదండి చినజీయర్ స్వామి ప్రవచనాలను శ్రద్ధగా ఆలకించారు. కొత్వాల దంపతులు చినజీయర్ స్వామి ఆశీర్వాదం పొందారు.

## హోటల్‌కన్నా అకాల మరణం విచారకరం : కొత్వాల



**పాల్వంచ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:** పాల్వంచ దమ్మపేట సెంటర్ హోటల్ యజమాని, నవ్వుల వీరభద్రం ( కన్నా) అకాలమరణం విచారకరమని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కన్నా గుండెపోటుతో శనివారం మరణించారు. ఆదివారం దమ్మపేట సెంటర్‌లోఇన ఆయన భౌతిక కాయానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఆయన సోదరుడు చిన్నాకు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతం తెలిపారు. ఆయన వెంట సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణరావు, కందుకూరి రాము, దారా చిరంజీవి, గంధం నర్సింహారావులు పాల్గొన్నారు.

## పద్మశాలీ సంక్షేమసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**పాల్వంచ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:** పద్మశాలీ సంక్షేమసంఘం పాల్వంచ వారు అయోధ్య బాలరాముడు చిత్రంతో, మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం అధ్యక్షుడు ఆడెపు రమాకాంత్ నేత ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దోమల కిషోర్, గుండు రవికుమార్ నేత దానం నర్సింహారావు నేత, దోమల ప్రవీణ్ నేత, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నవభారత్ పాఠశాల వార్షికోత్సవం

**పాల్వంచ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:** స్థానిక నవనగర్‌లోని నవకళా భారతిలో శనివారం రాత్రి అంగరంగ వైభవంగా నవభారత్ పాఠశాల 44వ వార్షికోత్సవం జరిగాయి. ముఖ్య అతిథిగా డాక్టర్ ఇందిరారాణి, మైనింగ్ కాలేజ్ ప్రొఫెసర్లు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ ఎంవీ శ్రీనివాసరెడ్డి పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచానికి ధీటుగా విద్యార్థి దశలోనే ఆలోచనలను, ప్రణాళికలను సంసిద్ధం చేసుకోవాలని అన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ కృష్ణ, నవభారత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం జ్యోతి పాల్గొన్నారు.




## ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు



**ములకలపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ 45వ జన్మదిన వేడుకలు ములకలపల్లి, జగన్నాధపురం గ్రామాల్లో ఆదివారం తుమ్మల అభిమానులు, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. అనంతరం యుగంధర్ జన్మదిన కేక్‌ను నాయకులు, అభిమానులు కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడపా నాగేశ్వరరావు, పేటేటి నర్సింహారావు, పర్వతనేని అమర్‌నాథ్, కారం సుధీర్, అనుమోలు నర్సింహారావు, సురభి రాజేష్, కరుటూరి కృష్ణ, బాల అప్పారావు, మిడియాల బుజ్జి, వాడే శేషగిరి, సున్నం సునీత, పామర్తి చందర్‌రావు, కోరం చెన్నారావు, పాలకుర్తి రత్నభూషణం, మహ్మద్ జహీర్, మరీదు నాగు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయం : సాబీర్‌పాషా



**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:** అత్యవసర పరిస్థితుల్లో మారుమూల పల్లెల్లో వైద్య సేవలందిస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్న గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మండలంలోని లోతువాగు ఏరియాలో ఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన స్వర్ణ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా స్థాయి మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ వైద్యనయం అందుబాటులో లేని మారుమూల ఏజెన్సీ పల్లెల్లో ఉంటూ ఎన్నో కష్టాలు పడుతూ అక్కడి ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారని, ఎంతో మంది ప్రాణాలు కాపాడిన చరిత్ర గ్రామీణ వైద్యులపై ఉందన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పేదలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరిని గుర్తించి అధికారికంగా వైద్యం అందించే వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈస మావేశంలో కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.



# కలకోట అభివృద్ధిలో తనదైనముద్ర వేసిన సర్పంచ్ దయామణి



## సహకరించిన అందరికీ ధన్యవాదాలు

**బోనకల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

మండలంలోని కలకోట గ్రామ పంచాయతీని సర్పంచ్ యంగల దయామణి తన పరిపాలనా కాలంలో అభివృద్ధి పథంలో నడిపించారు. ప్రజా సమస్యల మీద స్పందిస్తూ మౌలిక సదుపాయాల కల్పనలో ఆమె నిరంతరం పని చేశారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను ఆమె ఆధ్వర్యంలో పూర్తి చేయగలిగారు. వీటితో పాటు ప్రజలకు సామాజిక అవగాహన కల్పించి ఇం కుడు గుంతలు తీయడం ద్వారా నీటి పొదుపును ప్రజలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు లక్షలు వెచ్చించి ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటిక, కమ్యూనిటింగ్ హాల్స్ ను నిర్మించారు. గ్రామం లో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేసి ప్రత్యేకంగా కడియం నుంచి మేలుజాతి పంట మొక్కలు తెప్పించి రోడ్డుకు ఇరువైపులా నాటించి ప్రతిరోజు ట్యాంకర్ ద్వారా నీరు పోయించి పల్లెల్లో పచ్చని వాతావరణం సృష్టించారు.

పంచాయతీలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులో గ్రేడింగ్ చేయడం ద్వారా గ్రామంలో పరిశుభ్రతలో కీలకపాత్ర పోషించారు. వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా చూశారు. గ్రామంలో మిగిలి పోయిన సిసిరోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్థంభాలు, లింక్ రోడ్లను స్థానిక ఎంఎల్ఎ, ప్రస్తుత డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ద్వారా పూర్తి చేయించి అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కల్పించారు. పంచాయతీ పాలక వర్గం తీసుకునే నిర్ణయాలను అమలు చేస్తూ ప్రజల చేత శభాష్ అనిపించుకున్నారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్ లైటింగ్, పారిశుధ్యం, సామాజిక అవగాహనతో పాటు తెలంగాణ అమర వీరులు, గాంధీ, అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం వంటి మేదావుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించి దేశభక్తి చాటారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పరిపాలనలో తనదైన ముద్ర వేశారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆరోగ్య నియమ నిబంధనలు తెలియజేస్తూ పంచాయతీ ద్వారా ప్రత్యేక మాస్కులు పంపిణీ చేయించారు. కరోనా సోకిన వారికి దాతల ద్వారా గ్రామంతా పండ్లు, కూరగాయాలు, కోడిగుడ్లు, బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేయించి ఆదుకున్నారు. బతుకు దెరువుకు ఒరిస్సా, అస్సాం, ఛత్తీస్‌ఘడ్ నుంచి వచ్చిన వలస కూలీలకు మౌలిక వసతులు కల్పిస్తూ పంచాయతీ ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయించారు. ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా పల్లె ప్రగతి లాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని గ్రామస్థాయిలో పరిష్కారానికి అధికారుల ద్వారా రూపకల్పన చేశారు. ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా పల్లె ప్రకృతి వనం, నర్సరీ, వైకుంఠధామం, షెడ్ నిర్మాణం తీర్చిదిద్దుతూ మహిళా ప్రతినిధులు తామేమీ తక్కువ కాదంటూ సర్పంచ్ యంగల దయామణి అభివృద్ధిలో చురుగ్గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా పెద్దలు పైడిపల్లి కిశోర్‌కుమార్, ఉప సర్పంచ్ చావా హరిత, సెక్రటరీ లక్ష్మి, పాలక మండలి సభ్యుల సహకారం మరువలేనిదని ఆమె గుర్తు చేశారు. ఉపాధి కూలీలకు మా స్కులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. కరోనా నియమ నింబధనలు పాటించి పని చేసుకో వాలని సూచించారు. కూలీలకు సకాలంలో డబ్బులు అందేలా చూశారు. ప్రాణ సంకటమైన లెక్క చేయక ఇంటింటిసర్వేలో పాల్గొంటూ ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బందితో కోవిడ్ బాధితులకు వారి దినచర్యలో భాగంగా పల్స్ చెక్ చేయడం, శానిటేషన్ చేయించడం వంటి కార్యక్రమాలు చేయించారు. వారికి కావాల్సిన పిపి కిట్స్, శానిటేజర్లు, ఆక్సీమీటర్లు ఇచ్చి వారితో కలిసి గ్రూపులుగా ఇంటింటి సర్వేలో దయామణి పాల్గొన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న కోవిడ్ రోగులకు సైతం ప్రాణాలకు తెగించి ఆక్సిజన్ పల్స్ మీటర్‌తో చెక్ చేసి రికార్డులో నమోదు చేయించి ఖమ్మం ఆస్పత్రికి తరలిం చారు. ఈ సందర్భంగా రోగుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పకపుడు పర్యవేక్షించడం పల్ల సర్పంచ్, సెక్ర టరీ, సిబ్బందిని అభినందిస్తూ ప్రోత్సహించారు.

మొక్కల సంరక్షణలో శ్రద్ద చేపారు. నీటి ఎద్దడి లేకుండా రోజుకు మూడు, నాలుగు ట్యాంకుల ద్వారా నింపుకుని చెట్లు ఎండిపోకుండా కాపాడారు. ఎన్నడూ లేనట్టుగా పంచాయతీ సిబ్బందిపై పనుల భారం పడిందని శానిటేషన్, మంచినీటి సరఫరాలో ఎలాంటి లోపం జరగకుండా నిత్యం పర్యవేక్షించారు.

### కోవిడ్‌పై అవగాహన, ఐసోలేషన సెంటర్ల ఏర్పాటుపై చొరవ

గ్రామంలో కరోనా ప్రబలకుండా అరికట్టడం ప్రజల్ని ఎప్పటికపుడు స్వీయ నియంత్రణ చర్యలు పాటించేలా మైకు, డప్పు చాటింపు ద్వారా అవగాహన కల్పించారు. బాధితులకు సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు వారికి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. బాధితుల్లో ఇరుకైన గదులు కల ఉమ్మడి కుటుంబాల్లో నివాసం యోగ్యం లేని వారు కోవిడ్ బారిన పడితే వారిని హైస్కూల్ ఆవరణలో తాత్కలిక ఐసోలేషన్ సెంటర్ ఏర్పా టు చేశారు. కరోనా ఉధృతంగా ఉన్న నేపథ్య ంలో ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ప్రధాన వీధుల్లో హైపోక్లోరైట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు.

### సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, నీటి నిల్వ లేకుండా చర్యలు

వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని నీరు నిల్వ లేకుండా చేయడం, ప్రజలకు మలేరియా, డెంగీ లాంటి సీజనల్ వ్యాధులు బారిన పడకుండా లోతట్టు ప్రాంతాల ప్లాట్లను గుర్తించి వారికి మరు వ తోలించారు. అంతేకాకుండా ఎఫ్ఎఫ్‌సి, ఎన్ఎ ప్పి నిధుల నుంచి బురదమయంగా ఉన్న రోడ్ల ను గుర్తించా సుమారు 17 చోట్ల సిసి రోడ్లు వేయించారు. నీటి ఎద్దడి రాకుండా బోర్లు ఎప్ప టిపుడు మరమ్మతులు చేయించారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పండుగ అయిన బతుకమ్మను ఘనంగా నిర్వహించారు.

### ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు

అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నిరంతరం నిఘా పెంచారు. గ్రామంలో డ్వాక్రా మహిళలకు కుట్లు, అల్లికలు నేర్చువడంలో శిక్షణ ఇప్పించారు. ప్రజల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకుం టూ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయించి వేల రూపాయల మందులు ఉచితంగా పంపిణీ చేయించారు. అంగన్‌వాడీల్లో వివిధ కార్యక్రమా ల్లో పాల్గొని ప్రోత్సహించారు. ప్రజల సహకా రంతో అభివృద్ధి చేయడం ఆనందంగా ఉంద న్నారు. ఈ అభివృద్ధిలో







పెద్దలు పైడిపల్లికిశోర్ కుమార్, చావా లక్ష్మణ్‌రావు, యంగల అమర య్య, తోటపల్లి దావీదు, బందెల ముత్తయ్య, మోహన్‌రావు, సాల్మన్ పలువురు మాజీ ప్రతినిధులు సహకరించారన్నారు.

తనతో కలిసి పనిచేసిన పంచాయతీసిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశాలు, ఐకెపి, ఎఎన్ఎంలు, విఆర్ఓలు, సెక్రట రీ లక్ష్మి, ఉప సర్పంచ్ చావా హరిత, ఎంపిటిసి మార్థమ్మ, వార్డు సభ్యులు ఇటికాల వెంకట నర్సమ్మ, బాజనేని కృష్ణకుమారి, ధర్నాసి అంజి, బలుగురి రతమ్మ, యంగల వెంకటేశ్వర్లు, తోట పల్లి నాగరత్నం, చావా రామకృష్ణ, కుడుపుగంటి పురుషోత్తం, కోఆప్షన్ సభ్యులు తోటపల్లి సాల్మన్, చావా ఉత్తరయ్య, కె.పద్మ, మాజీ సర్పంచులు , ఉప సర్పంచులు, హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యాశాఖ కమిటీలు సహకారం మరువలేనిదని దయామణి అన్నారు.

# నా పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం గర్వంగా ఉంది

## తుమ్మల యుగంధర్

**ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి:**

తన జన్మదిన వేడుకల సందర్భంగా తనపై తన తండ్రి రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి ఆయన ప్రసంగించారు. ఆదివారం తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై తన తండ్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై ఉన్న అభిమానంతో తన పుట్టినరోజు సందర్భంగా వందలాది మంది రక్తదానం చేయడం తనకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఆయన కూడా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు మొక్కలను నాటారు. తుమ్మల అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రముఖ



చిన్న పిల్లల వైద్య నిపుణులు కూరపాటి ప్రతి ప్రారంభించారు. యుగంధర్ మాట్లాడుతూ.. తన జన్మదినం సందర్భంగా తనను ఆశీర్వదించిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్‌తో పాటు సాధు రమేష్ రెడ్డి తదితర నాయకుల అందరికీ, కార్యకర్లలందరికీ తాను రుణపడి ఉంటా నని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమ ర్తపు మురళి, చావ నారాయణ రావు, మిక్కిలినేని మంజుల నరేందర్, రావూరి కరుణా సైదాబాబు, మలీదు జగన్, మలీధు వెంకటేశ్వర్లు, చంద్రకాని చంద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహ్మద్ అశ్రీఫ్, పోట్ల వీరేందర్, షేక్ అబ్దుల్ రషీద్, తుపాకుల యలగొండ స్వామి, బాణాల లక్ష్మణ్, బొమ్మ ఉదయ్, నాళం సతీష్, మహిళా కాంగ్రెస్ నాయకులు చల్లా ప్రతిభా రెడ్డి, బిక్కసాని స్వరూ పారాణి, మేదరమెట్ల స్వరూప పాల్గొన్నారు.

# సింగరేణి కారుణ్య నియామకం ఆర్డర్స్ ఇవ్వాలి

## -రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థ నాశనం

## -మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4 ః**

సింగరేణి సంస్థలో మెడికల్, కారుణ్య నియామక డిపెండెంట్‌లకు సత్వరమే అపాయింట్మెట్ ఆర్డర్స్ అందజేయాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీకాలనీలోని ఏఐటీయూసీ ఆఫీస్‌లో విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటికే సింగరేణి సంస్థ యాజమాన్యంకు మెడికల్, కారుణ్య డిపెండెంట్ ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన సాధారణ, సింగరేణి ఎన్నికల నేపథ్యంలో కారుణ్య నియామక పత్రాలతోపాటు ఇతర నియామక పత్రాలు అందజేయడంలో జాప్యం జరిగిందన్నారు. 4 నెలలుగా మెడికల్, కారుణ్య డిపెండెంట్ ఉద్యోగ నియామకం అయిన సింగరేణి కుటుంబాల పిల్లలు వీటీసీ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. సింగరేణి సంస్థలో క్లర్క్‌లుగా, కెమిస్ట్రీలుగా, ఇతర ఉద్యోగాలలో సెలక్ట్ అయిన వారు డ్యూటీలో జాయిన్ అయ్యారని, ఒక్క రోజు డ్యూటీ చేసిన తర్వాత ఆర్డర్ వాపసు తీసుకన్న యాజమాన్యం ఇంతవరకు ఇవ్వకపోవడంలో అంతర్యం ఏమిటి అని అన్నారు. అప్పుడు



బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థ నాశనం ఆవుతుందని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి సంస్థ యాజమాన్యం వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి వీటీసీకి పంపాలని కోరారు. లేని పక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి

**-ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ఉప ప్రధాన కార్యదర్శి**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఆర్టీసీ కార్మికులు తమ కోరుకున్న విధంగా కార్మిక వ్యతిరేక ప్రభుత్వం గద్దె దిగి కార్మిక సంక్షేమమే తమ విధానమని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన ప్రభుత్వం అధికారులు రావడం పట్ల ఆర్టీసీ కార్మికులు సంతోషంగా ఉన్నారని, ఆర్టీసీ కార్మికుల సంతోషాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ఉప ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, లింగమూర్తిలు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం కార్మికులను కలుసుకుందాం, సమస్యలు తెలుసుకుందాం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం డిపోకు విచ్చేసిన వీరాంజనేయులు, లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లులకు ఖమ్మండి డిపో ఆర్టీసీ ఉద్యోగులు ఘనంగా పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ తరపున యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన విధానాన్ని, పరిష్కరించాలని డిమాండ్ చేసిన విధానాన్ని కార్మికులకు వీరాంజనేయులు, లింగమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్టీసీ ఉద్యోగుల నుంచి వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వీకరించారు. మీ నుండి సేకరించిన సమస్యలు అన్నింటిని ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని నాయకులు ఖమ్మం డిపో ఉద్యోగులకు తెలియజేశారు. భారత రవాణారంగాన్ని నిర్వీర్యం చేసి మొత్తం రవాణారంగ కార్మికులను ఇబ్బందులకు గురిచేసే కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు ఫిబ్రవరి 16వ తేదీన జరుగనున్న దేశవ్యాప్త సమ్మెలో ఆర్టీసీ కార్మికులు అందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంబాబు, పిట్టల సుధాకర్, ఖమ్మం డిపో అధ్యక్ష, కార్యదర్శులు పగిళ్లపల్లి నర్సింహారావు, గుగ్గిళ్ళ రోశయ్య, రీజియన్, డిపో కమిటీల నాయకులు గుండు మాధవరావు, డి.సరిత, మాధవి, గుర్రం రామారావు, బుగ్గవీటి లింగమూర్తి, మీసాల రవి, ఆర్.వి.కుమార్, రామలక్ష్మి, ఎస్.రాములు, వెంకటేష్, కందికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణా కాపుల్లో రాజకీయ చైతన్యం రావాలి

**- గ్రామ స్థాయినుండి సంఘ పటిష్టతకు కృషి**

**- ఉద్యోగుల, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం**

**- నూతన 2024 డైరీ ఆవిష్కరణ**

**- రాష్ట్ర అధ్యక్షులు బాల శ్రీనివాస్ పిలుపు**

ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 04 : తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా కాపుల్లో రాజకీయ చైతన్యం రావాలని తద్వారా వారి తోడ్పాటుకు ఉద్యోగుల, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని రాష్ట్ర మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం జిల్లా నూతన సంవత్సరం 2024 డైరీ ఆవిష్కరణ నగరంలోని యంబి గార్డెన్స్ నందు జరిగింది. అనంతరం జరిగిన సభకు జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న బాల శ్రీనివాస్ ప్రసంగిస్తూ మున్నూరు కాపుల ఐక్యతకు ప్రతిఒక్కరూ తారతమ్య భేదం లేకుండా చేయి చేయి కలిపి ముందుకు సాగాలని వారికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 83 శాఖల్లోని విశ్రాంత, సర్వీసులో ఉన్న ఉద్యోగులందరూ అండగా వుంటామన్నారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో 33 జిల్లాల్లో ఏ సంఘానికి లేనటువంటి ఉద్యోగుల సంఘం ఒక్క మున్నూరుకాపు కుటుంబ సభ్యులకు మాత్రమే ఏర్పాటుచేయడం ద్వారా మంచి పేరు ప్రతిష్టలు గుర్తింపు రావడం జరిగిందన్నారు. ఖమ్మం జిల్లాలోని కాపులు ఎంతో చైతన్యవంతులని వారి ప్రేరణ ఇతర జిల్లాల వారు అనుసరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి డైరీలను ఆవిష్కరింపచేశారు. చిన్నారి గోపిశెట్టి రుక్మిణీసాయిశ్రీ ప్రదర్శించిన నృత్యాలను ఆకట్టుకున్నాయి. ఈ సభలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర ,జిల్లా నాయకులు ఏనుగుల సత్యనారాయణ పటేల్,ఇత్యాల వెంకటకృష్ణ, ధనుకుడ శ్రీనివాస పటేల్, తోకల సుధారాణి పటేల్, నిర్మల సూరిబాబు, కర్నాటి సోమయ్య, రాకం శ్యాంబాబు,రామన అచ్యుతరావు, ఎన్‌విఎన్ మురళి, కనపర్తి కోటేశ్వరరావు, పగడాల వెంకటఅప్పారావు, రుద్ర వెంకటనారాయణ, కూతురు కృష్ణమూర్తి, పసుపులేటి యుగంధర్, వాకా చంద్రశేఖర్, పగడాల రాంప్రసాద్, రాజోలు శ్రీశైలం, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, కొండూరి శ్రీనివాసరావు, రంగ నాగేశ్వరరావు, సంకినేని ప్రమోద్, శ్రీరాం నవీన్‌కుమార్, వలిశెట్టి వెంకటనర్సయ్య, మేకల రమేష్, తూము రాంబాబు, రాజోలు ఉపేందర్, దాస్యం ప్రవీణ్‌కుమార్, కురసాల కృష్ణప్రసాద్, ఇనుగంటి ప్రవీణ్, మేకల గోపాలకృష్ణ, పిఎన్ రావు, కనకం రామకృష్ణ, జి. నరేష్, రాష్ట్ర మున్నూరు కాపుసంఘం ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టి రంగారావు, ఆర్‌జెసి సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ, నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, మహిళా ప్రతినిధులు మేకల లక్ష్మీభవాని, సంకల ఉష, జయమ్మ, ఝాన్సీ, మల్లేశ్వరి, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.





# హనుమాన్ సినిమాను ఉచితంగా వీక్షించిన చిన్నారులు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు హనుమాన్ సినిమాను ఉచితంగా వీక్షించారు. అమెరికాలో నివాసం ఉంటున్న ప్రియాంక దంపతులు తలసేమియా చిన్నారుల్లో మానసిక ఉల్లాసాన్ని, ధైర్యాన్ని నింపేందుకు హనుమాన్ సినిమా చూపిస్తామని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులకు తెలిపారు. దీంతో చిన్నారులను ఆదివారం నగరంలోని ఓ థియేటర్‌లో హనుమాన్ సినిమాకు తీసుకెళ్లి చూపించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు పి.అనిత, పి.రవిచందర్‌లు మాట్లాడుతూ.. తమ తలసేమియా చిన్నారులను ఆదుకునేందుకు సాయం చేయడంతో పాటు వారిలో మానసిక ఉల్లాసాన్ని నింపేందుకు దాతలు ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. దాతల సహకారంతో తమ చిన్నారులు ఏ లోటు లేకుండా జీవిస్తున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ డి.నారాయణమూర్తి, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా సీపీ ప్రజా నేతల పట్ల కక్ష ధోరణిని ఖండించండి




**-సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా అఖిలభారత మహాసభ సందర్భంగా గోడ రాతల సందర్భంగా జరిగిన చిన్న ఘర్షణను ఆసరా చేసుకుని ఖమ్మం జిల్లా పోలీసులు, ముఖ్యంగా సీపీ సునీల్ దత్ ఆవేశంతో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు ఆవుల అశోక్, సి.వై.పుల్లయ్య, జి.అశోక్, తిమ్మిడి హనుమంతరావు, సునావత్ శ్రీను, గడ్డం లక్ష్మయ్యలపై కేసు బనాయించి జైలుకు పంపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఖమ్మం జిల్లా సిపి నాయకులను రౌడీషీటర్లు అని, నేర ప్రవృత్తి గలవారని ప్రకటించడం హేమమైన పద్ధతి అని, మా నాయకులు నేర ప్రవృత్తితో వ్యవహరించారా సీపీ వివరిస్తారా, విచ్చలిడిగా గంజాయి అమ్మే వాళ్లని, భూ అక్రమాలు చేసి దందాలు చేసే వారిని, పంపించే వారిని మీ పోలీసులు కొద్ది మంది అండగా నిలబడుతున్నారని, ప్రజలకు అండగా ప్రజా సమస్యల కోసం నిలబడే వారు ఎలా రౌడీలు అవుతారని ప్రశ్నించారు. సిపి వైఖరిని నిరసిస్తూ, అక్రమ కేసులను ఎత్తివేయాలని సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ ప్రెస్‌మీట్‌లో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకునపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, బందెల వెంకయ్య, కే.అర్జున్‌రావు, ఝాన్సీ, మంగతాయి, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల యుగంధర్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగరంలోని 30వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు అర్వపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిధి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లీ బాబు యాదవ్ చేతుల మీదుగా తుమ్మల యుగంధర్ జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరుణగిరి జ్యోతి నివాస్ ప్రాంగణంలోని అనాధ పిల్లలు, దివ్యాంగులు, మూగవారు సమక్షంలో కేక్ కట్ చేసి, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీను, కీత శ్రీనివాస్, పోనేబోయిన సాయి, ధారావత్ శివకుమార్, భూక్యా నాగేంద్రబాబు, మేకల మహేష్, గుగులోతు రవి, మల్లికార్జున్, కమలా, వేణు, గౌతమ్, పత్తిపాక వంశీ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతిపక్షం పాత్ర చక్కగా పోషించాలి

### -పినపాక నియోజకవర్గ బీజేపీ నాయకులు బాలరాజు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4 :



ప్రజలు అందరూ మోడి వైపు చూస్తున్న సమయంలో పార్లమెంట్ ఎలక్షన్‌లో ఓట్లు దండుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీజేపీపై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని, ప్రతి పక్ష పాత్రను బీఆర్ఎస్ చక్కగా పోషించాలని పినపాక నియోజకవర్గ బీజేపీ నాయకులు పొడియం బాలరాజు అన్నారు. ఆయన సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు సహకరించిన బీజేపీపై విమర్శలు చేయడం దొంగే దొంగ అన్నట్లు ఉందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు, వారి ఎమ్మెల్యేల బాగోతాలు భరించలేకనే ప్రజలు వారిని తిరస్కరించారని అన్నారు. ప్రజలను నిజాల నుండి మభ్యపెట్టాలని చూస్తే పార్లమెంట్ ఎన్నికల్లో మరో భంగపాటు తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, పున్నం బిక్షపతి, ముత్యాల వెంకటేశ్వర్లు, ఈసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కనులవిందుగా ఎక్సలెంట్ వార్షి కోత్సవం

### -అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
### -విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి
### -తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి
### -మణుగూరు ఎక్సలెంట్ విద్యాసంస్థల వార్షికోత్సవంలో ముఖ్య అతిథులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4 :








మణుగూరు మండల కేంద్రంలోని సంతోష్‌నగర్ గ్రామంలోని ఎక్సలెంట్ హైస్కూల్ నందు ఆదివారం ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షి కోత్సవం వేడుకను కనులవిందుగా ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఏఎంవో నాగేశ్వర్, మణుగూరు ఎంఈవో వీరాస్వామిలు హాజరై మాట్లాడారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. జాతీయ ,రాష్ట్ర స్థాయిల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ఫేర్ వంటి అనేక రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారని అన్నారు. పదవ తరగతిలో పదికి పది సాధిస్తూ నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని అన్నారు. ముందుగా ప్రత్యేకంగా విద్యాసంస్థల యాజమాన్యంతో పాటు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచి మంచి క్రమశిక్షణ అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పేర్కొన్నారు. విద్యతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడలలోకూడా పాల్గొనేలా ప్రోత్సహించాలని, వారిల్లో ఉన్న ప్రతిభను గుర్తించి చైతన్యవంతులని చేయాలని బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల్లో డాన్స్, బుర్రకథ, ర్యాంప్ వాక్‌తో పాటు అమ్మ గొప్పతనం, రైతుల కష్టాలు, ఆడ పిల్లల చదువులు వంటి ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల యాజమాన్యం యండీ ఖాదర్, యండీ యూసఫ్ షరీఫ్, యూకూబ్ షరీఫ్, సురేష్, ఖాన్, లెనిన్, నరేందర్, దండా రాధాకృష్ణ, నర్సా రెడ్డి, జిల్లాలోని వలు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం కోటేశ్వర్‌రావు, చైతన్య కృష్ణ, శేషగిరిరావు, ప్రమీల, నాగేంద్ర, పుచ్చకాయల



శంకర్, సింగరేణి హైస్కూల్ ప్రిన్సిపాల్ స్వరూపరాణి, డాక్టర్ శశిధర్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ పోటీలలో ద్వితీయస్థానం సాధించిన మొండికుంట వాసి

అశ్వాపురం,ఫిబ్రవరి04,ప్రభాతవార్త.



హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో శనివారం నిర్వహించిన మాస్టర్ క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలలో మండలపరిధిలోని మొండికుంటకు చెందిన పురమ అశోక్ ద్వితీయ స్థానం సాధించాడు.పోటీలలో హైదరాబాద్ జోన్‌లోని 28మంది పాల్గొన్నారు.పురమ అశోక్ సాధించిన ఘనత పట్ల మొండికుంట మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి మేడవరపు సుధీర్ ఎంపీటీసీ కమటం నరేష్ మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి మిత్రులు కుటుంబసభ్యులు అభినందనలు తెలిపారు.త్వరలో బెంగుళూరులో జరుగనున్న జాతీయ పురుషుల బాడీ బిల్డింగ్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొంటున్నట్లు అశోక్ తెలిపాడు.

## బేస్ క్యాంపు ఫారెస్ట్ వాచర్లు విధులనుండి తొలగింపు

అశ్వాపురం,ఫిబ్రవరి04,ప్రభాతవార్త.



మండల పరిధిలోని వెంకటా పురం పంచాయతీ సమీపంలోని పాలవాగు వద్ద చెట్లు నరికిన ఆరోపణలపై విచారణ నిర్వహించిన యానంబైలు రేంజర్ "జీహెచ్ శ్రీనివాస్ బేస్ క్యాంప్ వాచర్ బడేసాహెబ్ మరియు 14హాబిటేషన్ ప్లాంటేషన్ వాచర్‌ను విధుల నుండి తొలగించారు. ఆదివారం ఆయన చెట్లు నరికిన ప్రాంతాన్ని ఫారెస్ట్ అధికారుల బృందంతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి విచారణ అనంతరం వారిపై చట్టపరమైన చీటింగ్ కేసు మరియు పబ్లిక్ ప్రోపర్టీ కేసు పిడిపిటి సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

అశ్వాపురం,ఫిబ్రవరి04,ప్రభాతవార్త.



మండలపరిధిలోని మల్లెలమడుగులో పాదాల సత్యనారాయణ(40) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతిచెందాడు.స్థానికంగా నివాసం వుంటున్న మృతుని సోదరుడు మతిస్థిమితంలేని వాడు కావడంతో తన బాధ్యతను గుర్తెరిగిన డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మృతుని ఏకైక కూతురు పాదాల పూజిత తన తండ్రికి తలకొరివి పెట్టి గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచింది.గ్రామ మున్నూరుకాపు సంఘం నాయకులు కమటం వెంకన్న బచ్చు వెంకటరమణ దండి రాములు చెంచల రాము బైరు వెంకన్న తోట నాగేశ్వరరావు ముగ్గు ప్రభాకర్ లింగాల వెంకన్న శివ గ్రామస్తులు ఉడుతల ఐలయ్య బానోత్ బాలు మృతదేహాన్ని సందర్శించి మృతుని కుటుంబసభ్యులను ఓదార్చారు.

## విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలి

జనగామ టౌన్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :

ఈనెల 11, 12తేదీలలో ఖమ్మంలో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని జనగామ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య పిలుపునిచ్చారు. జనగామ జిల్లాకేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల విజయవంతంకోసం జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు, ఈసందర్భంగా కరపత్రాలు, వాల్‌పోస్టర్లను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండలస్థాయి బాధ్యులు మహాసభల విజయవంతంకోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని లక్ష్మయ్య కోరారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

అశ్వాపురం,ఫిబ్రవరి04,ప్రభాతవార్త.



రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలపరిధిలోని సీతారామపురం బీజీకొత్తూరు మధ్య మణుగూరు కొత్తగూడెం ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రి జరిగింది.ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిని టాటా ఏసీ వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు పాల్వంచకు చెందిన వ్యక్తిగా గుర్తించారు.పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు,ఫిబ్రవరి04,ప్రభాతవార్త.



తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ మణుగూరు డివిజన్ నూతన కమిటీ ఎంపికను ఆదివారం మణుగూరులో నిర్వహించారు. ఈ ఎంపికలో అధ్యక్షుడిగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గోవింద్,ఉపాధ్యక్షుడిగా బీట్ ఆఫీసర్ ఎర్రయ్య జనరల్ సెక్రటరీగా బీట్ ఆఫీసర్ శ్యామ్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అరుణ బాబూరావు,జనరల్ సెక్రటరీగా బీటీసీ నాయక్ ఇతర కమిటీసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రేపటి నుంచి బీజేపీ ఆధ్వర్యంలో గావ్ ఛలో అభియాన్

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్



*కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో రేపటినుండి జిల్లావ్యాప్తంగా గావ్ ఛలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు కార్యక్రమం జరుగుతుందని, జాతీయ పార్టీ అధ్యక్షుడు నుంచి పోలింగ్ బూత్ అధ్యక్షుల వరకు త్రపీ ఒక్కరూ గ్రామాల్లో బస్తీలో 24 గంటల పాటు ఉంటారని, ఆ గ్రామంలో ఉన్న ప్రజాసమస్యలను గుర్తించడం, స్వాతంత్ర్య సమరయోధులను కలుపుకోవడం, సమాజంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని ప్రత్యక్షంగా కలుసుకోవడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో చిలుకూరి రమేష్, బిజ్జం శ్రీనివాస్‌రెడ్డి, పసుమర్తి సతీష్, కొమ్ము వంశీ కుమార్, రాజేష్ నాయక్, సందీప్, బొమ్మినేని క్రాంతి పాల్గొన్నారు.

## ఇతర యూనియన్ల నుంచి బీఎంఎస్‌లో చేరికలు





*కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్‌లో ఇతర యూనియన్ల నుంచి సింగరేణి నాయకులు చేరారు. కొత్తగూడెంలోని బీఎంఎస్ కార్యాలయంలో జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన చేరికల కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి జేబీసీసీఐ, సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ బోర్డు మెంబర్ పి.మాధవ్‌నాయక్, సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి టీఎస్ పవన్‌కుమార్‌లు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో వివిధ కార్మిక సంఘాలలో ఉన్నత పదవుల్లో పనిచేసిన సీహెచ్ అశోక్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ కట్ల ఈశ్వరాచారీ, సీనియర్ మైనింగ్ సర్దార్‌లకు పి.మాధవ్‌నాయక్, టీఎస్ పవన్‌కుమార్‌లు కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం అశోక్, ఈశ్వరాచారీలు మాట్లాడుతూ... కార్మికుల పక్షాన బీఎంఎస్ చేస్తున్న పోరాటాలు, కార్మిక హక్కులను కాపాడేందుకు బీఎంఎస్ చేస్తున్న కృషి పట్ల వారు ఆకర్షితులై, బీఎంఎస్ ద్వారానే కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలి



*కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

ప్రతీ ఒక్కరూ సమాజ శ్రేయస్సు కు మహాత్మా పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ల దార్శనికత్వ వెలుగులో, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్ అన్నారు. రామవరం ఎస్‌సీబీ నగర్‌లోనే న్యూ మోడ్రన్ ఇక్రా పాఠశాలలో ఎంఏ బాసిత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస సదస్సు లో సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, బహుజన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు, డీజీఎం చంద్రమౌళిలు పాల్గొని మాట్లాడారు. పూలే, డాక్టర్ అంబేద్కర్ మార్గనిర్దేశంలో సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి పర్చుకోవాలని అన్నారు. క్రమశిక్షణ, వ్యక్తిగత ప్రవర్తన, విద్యాభ్యాసం, రాజ్యాంగం కులవివక్షతలపై పూర్తి అవగాహనతో ఉండి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జినుగు బాలశౌరి, కమలారాణి, సుగుణారావు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో సెయింట్ మేరీస్ విద్యార్థి ప్రతిభ



*బోనకల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*

ఈనెల 3న ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్‌లో మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థి బోళ్ల శివ తృతీయ బహుమతి కైవసం చేసుకున్నాడు. ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బోళ్ల శివ మొదటి నుంచి చదువులో మంచి ప్రతిభ చూపేవాడు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్‌లో తృతీయ బహుమతి సాధించడం పట్ల విద్యార్థి శివను స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ భారతి, కరస్పాండెంట్ ఫాదర్ ఫిలిఫ్, ఉపాధ్యాయులు మాథ్యూ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోళ్ల భిక్షపతి, మండల ప్రముఖులు తదితరులు అభినందించారు.

## బాలుని అదృశ్యంపై కేసు నమోదు

*కారేపలి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*



పోలంపల్లి గ్రామానికి చెందిన జరుపుల నిఖిల్ అనే విద్యార్ధి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు ఆదివారం పేర్కొన్నారు. జరుపుల నిఖిల్ (17) భద్రాద్రికొత్తగూడెం జిల్లా అబ్దుల్ కలాం కాలేజీలో పాలిటెక్నిక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. జనవరి 23వ తేదీన కొత్తగూడెం కాలేజీకి వెలుతున్నానని చెప్పి ఇంట్లో నుండి వెళ్ళాడు. అయితే అప్పటి నుండి నిఖిల్ ఇంటికి రాకుండా అతని తల్లిదండ్రులతో రోజు మాట్లాడుతూనే ఉన్నాడని, అయితే 3వ తేదీ హైదరాబాద్ నుండి ఒక వ్యక్తి నిఖిల్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ బాబు ఆధార్ కార్డు దొరికిందని, అయితే మీ బాబు లేడని చెప్పడంతో ఖంగారుపడి వెంటనే తల్లిదండ్రులు హాస్టల్‌కు ఫోన్ చేయడంతో అసలు మీ బాబు జనవరి 23 నుండి కాలేజీకి రావడం లేదని వారు తెలపడం జరిగిందన్నారు. అయితే నిఖిల్ తల్లిదండ్రులు చుట్టుపక్కల వాకబు చేసి ఎక్కడ ఆచూకీ లభించకపోవడంతో నిఖిల్ తల్లిదండ్రుల పిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను ఆదుకుంటాం

*కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ చేసిన ఆగడాలను అడ్డుకుంటూ అవమానాలు భరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పోరాడిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు.ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరిగి తీరుతుందని స్పష్టం చేశారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఆదివారం జరిగిన ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొన్నా దయాకర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఓడిపోయిన పార్టీకి సంబంధించిన వారు రెచ్చగొట్టి గొడవలు చేయాలని ప్రయత్నాలు చేస్తారని ఆందోళన చెందకుండా సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత జరిగిన అక్రమ కేసులను, జైలుకు పంపించడం లాంటి అవమానాల గురించి కార్యకర్తలు ప్రస్తావించగా ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అక్రమ కేసులు బనాయించిన వారికి తగిన సమయంలో బుద్ధి చెప్పడం జరుగుతుందని,ఎట్టి పరిస్థితులలో కొత్తగా అవకాశం కోసం వచ్చే వారిని నమ్మే పరిస్థితి లేదని అన్నారు.10 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎలాంటి ఒత్తిళ్లకు మానసికంగా కుంగిపోయారో కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని వారికి ఎలాంటి ఆపద వచ్చినా కాపాడుకుంటామని కార్యకర్తలకు మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, బి.లక్ష్మీ నారాయణ,బానోత్ నరసింహనాయక్, మేకపోతుల మహేష్, రాధాకృష్ణ, ప్రవీణ్ కుమార్, తొండల ముత్తయ్య, వెంకన్న,మహేష్, పిచ్చయ్య, ఉపేందర్ తరులు పాల్గొన్నారు.




## విద్యార్థులను అభినందించిన డీఎస్పీ



*ఇల్లందు,అర్బన్,ఫిబ్రవరి, ప్రబాతవార్త4:*

మహారాష్ట్ర నాగపూర్‌లో జరిగిన జాతీయ స్థాయి అండర్ 16 కబడీ పోటీల్లో ప్రతిభ కనబర్చిన ఇల్లందు అశ్రమ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి జాటోత్ జగన్,జెడ్పీహేచ్ఎస్ గోవవిద్రాల పాఠశాల 8తరగతి చదువుతున్న విద్యార్థి మోహన్‌లను డీఎస్పీ రమణమూర్తి అభినందించారు.భష్యత్తులో మరింత ప్రతిభనుకబర్చి అంతర్జాతీయస్థాయి పోటీల్లో సైతం పాల్గొనాలని వారికి సూచనలు చేశారు.ఇదిఇలా ఉండగ సీఐ కరుణాకర్ సైతం విద్యార్థులను అభినందించారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



*ఇల్లందు,అర్బన్,ఫిభ్రవరి, ప్రబాతవార్త4:*

ఈ నెల 16న జేఏసీ అధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలే విజయవంతం చేయాలని కార్మిక జేఏసీ నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్బంగ వారు మాట్లాడుతూ,కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తు దేశ వ్యాపిత సమ్మెతో పాటుగ్రామీణ బంద్‌కు సైతం పిలుపునిచ్చామన్నారు.ఈ కార్యక్రమాలను విజయవంత చేయాలని కార్మికలోకానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యమ్రంలో జేఏసీ నాయకులుయాకుబ్‌షావళి,తాళ్ళూరి కృష్ణ, సారంగపాణి, రాసుద్దీన్, వెంకటనారయణ, పరుచూరి వెంకటేశ్వరరావు, శంకరయ్య, నబి తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ ఉద్యమాన్ని ఢిల్లీ స్థాయికి తీసుకెళ్లాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*



ఎస్సీ వర్గీకరణ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ లక్ష్య సాధనకై, వర్గీకరణ ఉద్యమాన్ని ఢిల్లీ స్థాయికి తీసుకొని పోయి మన సమస్యను దేశస్థాయిలో చర్చ జరిపే విధంగా ఉద్యమాన్ని నడపాలని మోదుగు జోగారావు ఇపలుపునిచ్చారు. ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి నాయకత్వంలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఈ నెల 5,6 తేదీల్లో చేపట్టామని, విజయవంతం చేయాలని, మాదిగ జేఏసీ నాయకులు పాల్గొనాలని కోరారు.



## ఎంపీ స్థానానికి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని దరఖాస్తు చేసిన బానోత్ లక్ష్మనాయక్



**కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

మహబూబాబాద్ పార్లమెంట్ స్ధానానికి పోటీ చేయడానికి ఐఎన్‌టీయుసీ సీనియర్ నాయకులు ,రిటైర్డ్ న్యూక్లియర్ ప్యూయల్‌యు కాంప్లెక్స్ (ఎన్‌ఎఫ్‌సి) ఉద్యోగి బానోత్ లక్ష్మణ్‌నాయక్ ధరఖాస్తు చేశారు.గత 20ఏళ్ళ నుండి కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంఘంగా ఉన్న ఐఎన్టీయుసీలో కీలక నేత అనుభవంతో ప్రత్యక్ష రాజకీయాల్లో నేరుగా కాంగ్రెస్ పార్టీ తరుపున ఎస్టీ రిజర్వుడు స్ధానం అయిన మహబూబాబాద్ పార్లమెంట్ స్ధానానికి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ గాంధీభవన్‌లో ధరఖాస్తు చేశారు.భవిష్యత్తులో పూర్తిస్ధాయిలో కాంగ్రెస్ పార్టీ తరుపున సేవలను అందించడానికి సిద్దంగా ఉన్నట్టు త్వరలోనే క్షేత్రస్ధాయిలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానానికి తన గురించి వివరించి కాంగ్రెస్ పార్టీకి ఐఎన్‌టీయుసీ ద్వారా గడచిన ఎన్నికల్లో విజయాలకు తన పాత్రను తెలియజేయడంతో పాటు, కీలక నేతలను వరుసగా కలవడం జరిగిందని కామేపల్లి మండలం గోవిద్రాల గ్రామానికి చెందిన లక్ష్మణ్‌నాయక్ ఆదివారం తెలిపారు.పార్టీ అధిష్టానం గుర్తించి గిరిజన నేత అయిన తనకు అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఇల్లందు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్‌నాయకులు చీమల వెంకటేశ్వర్లు, కామేపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ ప్రేమ్‌కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం

కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటన కామేపల్లి మండలం పింజరమడుగు తండాలో చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు... ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.... కుటుంబ విషయమై భార్య, భర్త ఇరువులు ఘర్షణ పడ్డారు.భర్త పొలం పనికి వెళ్ళి ఇంటికి రాగా భార్య కనిపించలేదు.ఈ నెల 2వ,తేదీ నుండి ఆమె ఆచూకీ కోసం గాలించిన ఫలితం లేకపోవడంతో ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ ఆమె భర్త భూక్యా శ్రీను స్ధానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అతని ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన్నట్లు హెడ్ కానిస్టేబుల్ జడల రవి ఆదివారం తెలిపారు.

## అండర్ రైల్వే జోన్ పరిధిలో రెండు రోజులు నీటి సరఫరా బంద్

**ప్రభాతవార్త-కరీమాబాద్:**

లోయర్ మానేర్ డ్యామ్(ఎల్ఎండి) కరీంనగర్ పంప్ హౌస్ నిర్వహణ మరమ్మత్తులు కొనసాగుతున్న దృష్ట్యా ఎల్ఎండి నుండి ధర్మసాగర్ 60 ఎంఎల్‌డి రెజర్వాయర్‌కు వచ్చే రా వాటర్ సరఫరా నిలుపుదల చేయడం కారణంగా వరంగల్ అండర్ రైల్వే జోన్ ప్రాంతాంలో ఫిబ్రవరి 5,6 తేదీల్లో(సోమవారం, మంగళవారం) రెండు రోజుల పాటు నీటి సరఫరా ఉండదని బల్దియా ఎస్.ఈ.ప్రవీణ్ చంద్ర నేడొక ప్రకటనలో తెలిపారు.ఈ కారణంగా బల్దియా అండర్ రైల్వే జోన్ పరిధిలోని కరీమాబాద్, శివనగర్, రంగసాయిపేట, శంభునిపేట, తిమ్మాపూర్, సింగారం, మామునూరు, బొల్లికుంట, శాకరాశికుంట, ఎస్‌ఆర్‌ఆర్.తోట,ఏకశిలా నగర్, కాశీకుంట, ఖిలావరంగల్,ధూపకుంట, వసంతపురం, స్తంభం పల్లి, నక్కలపల్లి, లక్ష్మిపురం, బట్టుపల్లి, కడిపికొండ, రాంపూర్, మడికొండ, దేవన్నపేట ప్రాంతాలలో రెండు రోజుల పాటు నీటి సరఫరా ఉండదని,కావున ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఈ ఎస్.ఈ.విజ్ఞప్తి చేశారు.

## అవార్డు గ్రహీత శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**పర్వతగిరి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

కల్లెడ మాజీ సర్పంచ్ దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్ జన్మదిన వేడుకలను కల్లెడ బిఆర్‌ఎస్ పార్టీ క్యాంపు ఆఫీసులో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు జంగిలి బాబు, చింతనెక్కొండ మాజీ ఎంపిటీసీ దబ్బేట యాలాద్రి, ఏనుగల్లు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్, బిఆర్ఎస్ పార్టీ దౌలత్ నగర్ యూత్ అధ్యక్షులు బర్ల రాజశేఖర్, బొట్ల భాస్కర్, పసుల శ్రీనివాస్, కందికట్ల ప్రవీణ్, బర్ల హరీష్, దాసరి సారయ్య, దాసరి రాజు, బొట్ల సిద్దు, మేడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపంథా ఆధ్వర్యంలో నిరసన




**కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడాన్ని నిరసిస్తూ సీపీఐ ఎంల్ మాస్ లైన్ కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పండితాపురం మెయిన్ రోడ్డులో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు కోలేటి నాగేశ్వరరావు,డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌వి రాకేష్ మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా ఉన్న 3 విప్లవ పార్టీలు ఒకటిగా ఏర్పడుతున్న సమయంలో చిన్న గొడవను అడ్డం పెట్టుకుని తమ నాయకులను జైలుకు పంపించడం సరికాదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ డివిజన్ నాయకులు కేలోత్ లక్ష్మణ్, గుగులోత్ తేజ, ధరావత్ లక్ష్మణ్,మండల నాయకులు భీమిరెడ్డి రాము,వడ్డే వెంకటేశ్వర్లు,చల్ల రాజు, విశ్వనాథం,సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి మోటార్ సైకిల్ ఫల్టీ ఒకరికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

మోటార్ సైకిల్ అదుపుతప్పి ఫల్టీ కొట్టడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండల గోవింద్రాల బంజర స్టేజి వద్ద ఆదివారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్ధానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి....పాపటపల్లికి చెందిన నాగరాజు పాతలింగాలలో చదువకుంటున్న కుమార్తె వద్దకు వెళ్ళి తిరిగి ఇంటికి వెలుతుండగా అదుపుతప్పి ఫల్టీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన అతనికి కామేపల్లి 108ఈఎంటీ కొండ ప్రసాద్, పైలట్ రవీందర్‌లుప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## పంట చేనులో పనిచేస్తుండగా పాము కాటు

**కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

పంట చేనులో పనిచేస్తుండగా యువకుడు పాముకాటుకు గురైన సంఘటన కామేపల్లి మండలం మున్సిప్ బంజర గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్ధానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.....బి.స్వామి చేనులో పనిచేస్తుండగా పాము కాటుకు గురైయ్యాడు.దీంతో కుటుంబీకులు 108కి సమాచారం అందించడంతో సిబ్బంది ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్ధిక సాయం అందజేసిన తోటి స్నేహితులు



**కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

కామేపల్లి పంచాయితీ పరిధిలోని గోపాలపురంతండాలో ఇటీవల మృతి చెందిన భూక్యా భాస్కర్ కుటుంబానికి తోటి స్నేహితులు ఆదివారం ఆర్ధిక సాయం అందజేసి ఆదుకున్నారు.2003 2004 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కి చెందిన వారు మృతి చెందిన తోటి మిత్రుడు భాస్కర్ కుటుంబానికి రూ.22,500లను ఆర్ధిక సాయంగా అందజేశారు.స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నాటి 10వ,తరగతి విద్యార్ధులు భాస్కర్ సతీమణి ఉషాకు ఆర్ధిక సాయం అందించి మానవతను చాటుకున్నారు.వారి దాతృత్వాన్ని బాధిత కుటుంబాకులు, గ్రామస్తులు ప్రశంసించారు.ఆర్ధిక సహాకారం అందించిన వారిలో కె.శ్రీకాంత్, కె.రమేష్, పి.సందీప్, ఎన్.నాగరాజు, వై.విజయ, పి.వెంకట్, షేక్ బాబుజాన్, ఎం.చైతన్య, బి.మహేష్, జి.ఉపేందర్, కె.శ్రీను, సిహెచ్ జ్యోతిబాస్, జి.సంపత్, వి.నాగరాజు, ముకుందం, పి.వినయ్, టి.రామకృష్ణ, ఎస్‌కె హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు సాధారణ సర్వ సభ్య సమావేశం

**దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:**

నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో, దమ్మపేట గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం నిర్వహించే ఈ సాధారణ సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిధులుగా అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 10.30 ని॥ అన్నిశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశం అనంతరం అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లను సత్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘ సమావేశం



**దమ్మపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

స్థానిక వాసవిక్లబ్ కార్యాలయంలో దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ నెలవారి సమావేశం ఆదివారం జరిగింది. దారా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘ అభివృద్ధి, చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ క్రమంలో ఇటీవల మరణించిన పసుమర్తి రాఘవులు, సత్యభామల ఆత్మశాంతి కలగాలని మౌనం పాటించారు. అంతే కాకుండా పసుమర్తి రామభద్రం, కంభంపాటి సాయిల పుట్టిన రోజు కావడంతో వారికి సంఘం తరపున శుభాకాంక్షలు తెలపగా వారు సమావేశంలో సభ్యులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చారుగుండ్ల ప్రదీప్, కంభంపాటి సాయి, పసుమర్తి సత్యనారాయణ, అత్తులూరి పోసి, కంభంపాటి కృష్ణ, గారపాటి వెంకన్నబాబు, అత్తులూరి సతీష్, గుబ్బ సుమన్, పరిటాల రాము, చిన్ని, వినోద్, దారా శ్రీనివాసరావు, కొలిశెట్టి ప్రదీప్, పాలెపు ప్రసాద్, అడపా సాయి, పసుమర్తి వీరభద్రరావు, గ్రంధి రాఘవేంద్ర, దారా కిషోర్, బచ్చు రవి, కౌశిక్, సురేష్, కక్కిరాల శివ, శ్రీను, కాశి తదితరులు పాల్గొన్నారు.

## 28వ తేదీ నుండి కట్టమైసమ్మ తల్లి జాతర మహోత్సవం

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నారాయణపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ కట్టమైసమ్మ తల్లి జాతర మహోత్సవం ఈనెల 28వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 28వ తేదీ నుండి మార్చి 3వ తేదీ వరకూ ఐదు రోజుల పాటు జరుగు 13వ వార్షిక మహోత్సవ జాతర వేడుకలకు సంబంధించి కరపత్రాలను జాతర నిర్వాహకులు విడుదల చేశారు. జాతరకు సంబంధించి తగు ఏర్పాట్లను నిర్వాహకులు చేస్తున్నారు.

## పార్టీలో కష్టపడి పని చేసిన వారికే ఎంపీ టికెట్లు ఇవ్వాలి...

**కామేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీలో ఉండి కష్టపడి పనిచేస్తూ ఎన్నికలలో విజయ సాధనకు కృషి చేసిన వారికే త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసేందుకు పార్టీ అధిష్టానం టికెట్లను కేటాయించాలని కామేపల్లి కాంగ్రెస్ నాయకులు రాయల లక్ష్మయ్య ఆదివారం కోరారు.ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా రెబల్ అభ్యర్ధిగా బరిలో నిలిచిన చీమల వెంకటేశ్వర్లు మాహబూబాబాద్ పార్లమెంట్ స్ధానానికి ధరఖాస్తు చేసుకోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.అతని అభ్యర్ధిత్వాన్ని తొలగించాలన్నారు.మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌కే మహబూబాబాద్ పార్లమెంట్ స్ధానానికి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని ఆయన పార్టీకి విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడీ కేంద్రానికి మరమ్మతులు చేపట్టాలి

## ప్రహరీ గోడ లేక ఇబ్బందులు

**కారేపలి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

అంగన్వాడీ కేంద్రానికి మరమ్మతులు చేపట్టకపోవడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్న వైనం ఇది దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీలో గల అంగన్వాడీ కేంద్రం గోడలు బీటలు వాడడంతో పాటు తలుపులు అవసాన దశలో ఉండటంతో







ఇబ్బందికరంగా మారింది ప్రధానంగా పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో సమీపంలో పెద్ద గుట్ట ఉండటంతో విషపురుగులు వచ్చే అవకాశం ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆంతోళన చెందుతున్నారు అదేవిధంగా క్రిడా పరికరాలు లేకపోవడం పిల్లలకు ఆటలాడించేందుకు అవకాశం లేకుండా ఉంది ఈ కేంద్రంలో ప్రస్తుతం 8 మంది విద్యార్థులు వస్తున్నారు ఇకపోతే అంగన్వాడీ కేంద్రం ఆవరణలో ఏర్పాటుచేసిన బోరు సక్రమంగా నీరు లేకపోవడం ఇబ్బందికరంగా మారుతుందని స్థానికులు తెలుపుతున్నారు మిషన్ భగీరథ ద్వారా అంగన్వాడీ కేంద్రానికి పంపు ఏర్పాటు చేస్తే సమస్య తీరే అవకాశాలు ఉన్నాయి, దీనికి సంబంధించి సిడిపిఓ దయామణిని వివరణ అడగ్గా మండలంలో వివిధ అంగన్వాడీ కేంద్రాలో నూతన భవనాలతో ఏర్పాటుతోపాటు కొన్ని అంగన్వాడి కేంద్రాలకు మరమ్మతులు చేయాలని ప్రతి పాదనలు పంపామన్నారు మండలంలో 20 అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాల ఏర్పాటు చేయవలసి ఉందన్నారు.

## ఘనంగా మహిళా డాక్టర్లకు సన్మానం



**వైరా, ఫిబ్రవరి04,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ కాపా చంద్రకళ, డాక్టర్ తుమ్మా కవిత, డాక్టర్ పూర్ణకంటి లక్ష్మి, డాక్టర్ దారెల్లి హరితను ఘనంగా వారి ఆసుపత్రుల నందు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు. జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని మహిళా డాక్టర్లను శాలువాతో సన్మానించి బహుమతులు అందజేశారు. మహిళల యొక్క గొప్పతనాన్ని తల్లిగా ఇంట్లో సేవలందిస్తూ సమాజంలోని వివిధ రకాల అనారోగ్యాలతో ఇబ్బంది పడుతున్న వారికి సేవలందించడం చాలా గొప్ప పరిణామమని, భవిష్యత్తులో మరింత మంది మహిళలు వైద్య వృత్తిలో ప్రవేశించాలని క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, రీజన్3 చైర్‌పర్సన్ లగడపాటి ప్రభాకర్‌రావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, డాక్టర్ తుమ్మా శ్రీనివాసరెడ్డి, రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉపాధి కల్పన



**వైరా, ఫిబ్రవరి04,ప్రభాతవార్త:**

లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌లు పంపిణీ చేశామని, మహిళలకు ఉపాధి కల్పించేందుకే నిరుపేదలకు అందిస్తున్నామని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు లయన్ ఏనుగు హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా శాంతినగర్‌కు చెందిన కొమ్ము భవానికి కుట్టుమిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజన్ చైర్‌పర్సన్ లగడపాటి ప్రభాకర్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేద పాఠశాలలో గాయత్రి మంత్ర జపం



**వైరా, ఫిబ్రవరి04,ప్రభాతవార్త:**

వైరాలోని శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం దగ్గరలో ఉన్న వేద పాఠశాల నందు ఆదివారం విద్యార్థులు, భక్తులు బాలవికాస సాయి గాయత్రి మంత్రాన్ని 108 సార్లు జపం జపించారు. లయబద్దంగా వేద పాఠశాల విద్యార్థులు మంత్రాన్ని పఠించారు. భక్తులు జపంతో బోధించారు. గాయత్రి మంత్ర జప కార్యక్రమంలో భక్తులు, పాఠశాల నిర్వాహకులు, వేద పాఠశాల గురువు సుగల మాధవి, మాదినేని నాగరాజు, వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మల్లికార్జునరావుకి సన్మానం



**వైరా, ఫిబ్రవరి04,ప్రభాతవార్త:**

వైరా మండలం పుణ్యపురం గ్రామ మాజీ సర్పంచ్ గద్దె మల్లికార్జున్‌రావు పదవికాలం జనవరి31తో ముగిసింది. పదవి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి చేసిన కృషికి పుణ్యపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కష్టపడి గ్రామ అభివృద్ధికి పాల్పడిన పంచాయతీ పాలకవర్గం వారికి అభినందనలు తెలుపుతూ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ సభాధ్యక్షులు వాకదాని శ్రీనివాసరావు, నాగన్నబోయిన కృష్ణ, యంగాల కృష్ణయ్య ఆధ్వరనయంలో పంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామ పెద్దల సమక్షంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు శీలం నర్సిరెడినడ, మచ్చా వెంకటేశ్వరరావు(బుజ్జి), దొడ్డా పుల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, మట్టూరి వెంకటేశ్వరరావు, మచ్చా వెంకటేశ్వరరావు, బొళ్ళ వెంకటి, అర్జునరావు, వెంకటేశ్వర్లు, నరేష్, నాగబాబు, నాగరాజు, గ్రామ పెద్దలు, గ్రామ మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.




## సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి




**కారేపల్లి,ఫిబ్రవరి 4,, ప్రభాతవార్త :**

సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని మండల మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు కె వి కృష్ణారావు ప్రధాన కార్యదర్శి బి మంగీలాల్ అన్నారు జిల్లా సభకు ఆదివారం సింగరేణి మండలం నుండి భారీగా ఉపాధ్యాయులు తల్లి వెళుతున్న సందర్భంలో కారేపల్లి లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కొరకు ప్రభుత్వం విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు అలాగే టిఇటి సంక్లిష్టత తొలగించి ఉపాధ్యాయులు పదోన్నతులు, బదిలీలు పూర్తిచేయాలి, మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేసి రాజ్యాంగ ఆశయాలనుగునంగా శాస్త్రీయ విద్యావిధానం అమలు చేయాలపెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పథకం మెరుగు పరచాలని మన ఊరు మన బడి పెండింగ్ బిల్లులు చెల్లించాలిరావలసిన డిఎ లు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్, నాగలక్ష్మి, బానోత్ సూర్య కోషాది కారి ఎమ్. నాగేశ్వర రావు, మండల ఆడిటర్ డి. రాంబాబు కార్యదర్శులు రామకృష్ణ, శిరీష, రామారావు, శివకోటి, సరిత, సేవాజి, రామోజీ, వెంకటేశ్వర రావు, రమేష్, రాజన్, శ్రీలత సంతులాల్, శ్రీరామ్, సీనియర్ నాయకులు శేషయ్య, పి. నాగేశ్వర రావు భీమా ఉమాదేవి, బుచ్చయ్య, తడితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ విద్యార్థులను అభినందించిన స్థానిక డిఎస్పి రమణమూర్తి.



**కారేపల్లి, ఫిబ్రవరి 4,, ప్రభాతవార్త :**

అభ్యుదయ యూత్ క్లబ్ అనుబంధ సంస్థ ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో జనవరి 2024 చివరి వారంలో మహారాష్ట్ర నాగపూర్ మహానగరములో జాతీయస్థాయి జూనియర్ అండర్ 16 కబడ్డీ పోటీలలో పాల్గొన్న ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల 8వ తరగతిలో విద్యా అభ్యసించుచున్న జాటోతు జగన్ మరియు జడ్పీహెచ్ఎస్ గోవింద్రాల బంజర పాఠశాల 8వ తరగతి విద్యార్థి మాలోత్ మోహన్ లను జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇల్లందు డిఎస్పి రమణమూర్తి, సిఐ కరుణాకర్ లు అభినందించినారు ఈ కార్యక్రమంలో ఏకల్ అభియాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గాయత్రి పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్, ఉపాధ్యక్షులు అప్పలరాజు, ప్రధానోపాధ్యాయులు నామానాయక్, సంభాగ్ అభియాన్ ప్రముఖ్ వెంకన్న, ఆంచల్ అభియాన్ ప్రముఖ్ శివశంకర్, కార్యాలయ ప్రముఖ్ రాజు విద్యార్థుల తండ్రులు రాందాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సండ్ర నువ్వు చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమేనా..?

## - కాంగ్రెస్ నాయకులు

*తల్లాడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*

నియోజకవర్గ వ్యాప్తంగా తాను తీసుకొచ్చిన పనులను స్థానిక శాసనసభ్యురాలు నిలిపివేశారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వ్యాఖ్యానించటాన్ని తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అన్నెం కోటారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోవింద శ్రీను, వద్దె రామారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, రావుల గోపిగౌడ్, వెంకట మైబు, మాజీ ఎంపిటిసి తాళ్ళజోసెఫ్ మాట్లాడుతూ గ్రామాల్లో గత ప్రభుత్వాల హయాంలో సింగరేణి నిధులతో పిడమర్తి నియోజకవర్గ ఇంఛార్జిగా రూ. 5 కోట్లు నిధులు మంజూరు చేస్తే ఎమ్మెల్యేగా ఎన్నికైన సండ్ర ఆ పనులు చేయించకుండా



తనకు అనుకూలంగా ఉన్న సర్పంచ్‌లతో కాంట్రాక్టర్లతో పనులు చేయించారని, దెయ్యాలకు వేదాలు వల్లించినట్లు ఆయన చేసిన పనులను నియోజకవర్గ ప్రజలు మరిచిపోలేదని గురువింద సామెతగా ఎమ్మెల్యేగా రాగమయి గెలిచి రెండు నెలలు పూర్తి కాకముందే అధికార యంత్రాంగం, ఎమ్మెల్యే కలిసి పనులు అడ్డుకుంటున్నారని విమర్శలు చేయడం సండ్ర అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. సండ్ర హయాంలో ఉన్న అధికారులే నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్నారనే అప్పుడే వారిపై విమర్శలు చేయడం తగదని అన్నారు. తల్లాడ మేజర్ పంచాయితీలో రూ. 10 కోట్లతో చేపట్టిన పనులపై బహిరంగ విచారణకు సిద్ధమేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేపై బహిరంగ ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, మీరు కూడా చర్చకు సిద్ధమేనా అని నాయకులు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ మల్లిఖార్జునరావు, బాలాజీ నాయక్, కటికి కిరణ్‌కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మా బొరుసు ఆటలో వృద్ధ దంపతుల మెడలో గొలుసు లాక్కున్నది మహారాష్ట్ర గ్యాంగ్‌గా పోలీస్‌ల గుర్తింపు

## - మూడు బృందాలు మహారాష్ట్ర పయనం

*తల్లాడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*

రెండు రోజుల క్రితం సంచలనం సృష్టించిన బొమ్మా బొరుసు ఆటలో వృద్ధ జంట మెడలో గొలుసు లాక్కుని పరారైన దొంగల ముఠా మహారాష్ట్ర గ్యాంగ్‌గా పోలీసులు ధృవీకరించినట్లు తెలిసింది. వైరాలో కంటి పరీక్షలు చేయించుకుని బస్సులో జూలూరుపాడు వెళ్ళేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, పాపకొల్లు గ్రామానికి చెందిన వాంకుడోత్ కేతానాయక్, బాలీలను గ్యాంగ్ పథకం ప్రకారమే బస్టాండ్‌లో కారెక్కించుకుని కొద్ది దూరం వచ్చాక బొమ్మా బొరుసు ఆటలో దింపారు. ఓ దశలో వృద్ధ జంటను గ్యాంగ్ బొమ్మా బొరుసు ఆడించి మెడలో బంగారు గొలుసు లాక్కోవడం ఏమిటని పోలీస్‌లు కట్టు కథ అల్లారనే సందేహం వచ్చిన నేపథ్యంలో గ్యాంగ్‌ఫొటోలు సిసి కెమెరాలో నిక్షిప్తం కాగా వాటిని పోలీస్‌లు వృద్ధ జంటకు చూపించగా వారేనని గుర్తించడం గతంలో ఖమ్మంలో కూడా ఇలాంటి సంఘటనలకు






పాల్పడటంతో వారి రికార్డులు పోలీస్‌లు గుర్తించడంతో వారు మహారాష్ట్ర గ్యాంగ్ పనేనని పూర్తి అవగాహనకు రావడంతో జిల్లా నుండి మూడు బృందాలు ఆదివారం మహారాష్ట్రకు వెళ్ళేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. సాధారణంగా గ్యాంగ్ ఒంటరి మహిళలపై దాడి చేయడం, మెడలో మంగళ సూత్రాలు లాక్కోవడం, ఎదురు తిరిగితే దాడి చేసిన సంఘటనలు చూశాం.. కానీ దీనికి భిన్నంగా వృద్ధ జంటలను జీవితంలో ఆడని బొమ్మా బొరుసు ఆటలోకి లాగడం, వందకు వంద, రెండు వందలకు రెండు వందలు మొదట్లో లాభం చేకూర్చడం, ఆ తరువాత వేలలో డబ్బులు గుంజుకుని మెడలో ఉన్న నాలుగు తులాల చైన్‌ను తాకట్టు పెట్టించి, ఆటలో ఓడిపోయారని మంగళసూత్రాన్ని సైతం మహారాష్ట్ర గ్యాంగ్ లాక్కుని తల్లాడ ఊరి చివర కారులో నుంచి నెట్టివేయడంతో పోలీస్‌లకు సవాల్ విసరడంలో మహారాష్ట్ర గ్యాంగ్ సవాల్ విసిరిందనటంలో సందేహం లేదు. పోలీస్‌లకు మాత్రం ఈ కేసు తల నొప్పిగా మారగా, ఏది ఏమైనా వైరాలో జంటను కారులో ఎక్కించుకోవడం, జూలూరుపాడుకు వెళ్ళకుండా కల్లూరు వైపు కారును తిప్పి వారిని బలవంతంగా దించడంతో రెండు మండలాల్లో సంఘటన సంచలనంగా మారడంతో పోలీస్‌లు కూడా కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు తెలిసింది.

# రేజర్లను మోడల్ గ్రామంగా తీర్చి దిద్దుదాం

## రూ. 96 లక్షలతో సీసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:*

అభివృద్ధిలో రేజర్ల గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చి దిద్దుతానని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అన్నారు. రేజర్ల గ్రామంలో రూ. 96 లక్షలతో సీసి రోడ్లకు ఆదివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా ఏర్పాటు చేస్తానని, వర్షాకాల సమయంలో మట్టి రోడ్ల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఉన్న మట్టి రోడ్లు అన్ని సీసీ రోడ్లుగా నిర్మించనున్నట్లు డా. రాఘమయి అన్నారు. మండలంలోని ఈ గ్రామం అబివృద్ధిలో మోడల్ గ్రామంగా తీర్చి దిద్దనున్నట్లు ఆమె అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు



ఇచ్చినటువంటి హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దశల వారిగా హామీలను నెరవేరుస్తున్నారని, 6 గ్యారంటీ పథకాల్లో 2 పథకాలు అమలవుతున్నాయని, మరో రెండు పథకాలైన 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, మహిళలకు రూ. 500 లకు వంట గ్యాస్, ఈ రెండు పథకాలు త్వరలో సీఎం అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని డా. రాఘమయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే దిశలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని ఆమె అన్నారు. ప్రజలు ఎంతో కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారని, మీ కష్టానికి తగినట్లు మీరు కోరుకునే విధంగా ప్రభుత్వం పని చేసి తీరుతుందని డా. రాఘమయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, సొసైటీ చైర్మన్ నర్సింహారెడ్డి, సత్తెమ్మగూడి చైర్మన్ కె. సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బి. సుబ్బారెడ్డి, కె. రాంబాబు, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, కమల్‌రాజు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# సత్తుపల్లి జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ డివిజన్ అధ్యక్షుడిగా శ్రీను



*సత్తుపల్లి, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:*

సత్తుపల్లి ఫారెస్టు డివిజన్‌లో ఫారెస్టు అధికారుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ డివిజన్ స్థాయి కమిటీకి ఈ దిగువ తెలిపిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా బి. శ్రీను డిఆర్ఓ (తల్లాడ), ఉపాధ్యక్షుడిగా ఎం. భరత్ కుమార్ ఎఫ్‌బిఓ (పెరికికుంట), జనరల్ సెక్రటరీ ఎల్. రాంబాబు ఎఫ్‌బిఓ (లోకారం), ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. కృష్ణమూర్తి ఎఫ్ఎస్ఓ (భవన పాలెం) , జాయింట్ సెక్రటరీ వి. సాంబయ్య ఎఫ్‌బిఓ (తురకలగూడెం), ట్రెజరర్ ఎండి. అజీం అలీ ఎఫ్‌బిఓ (కల్లూరు) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి. సాంబు వరంగల్, మురళీ కృష్ణ ఇల్లందు విష్ణువర్ధన్ మహబూబాబాదన, విక్రమ్ కుమార్ మహబూబాబాద్, సతీష్ పాల్వంచ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

## తెలంగాణ పంచాయితీ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షుడిగా చల్లా వీరయ్య



*తల్లాడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*

తెలంగాణ పంచాయితీ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షుడిగా చల్లా వీరయ్య ఎన్నికయ్యారు. మండల పరిషత్




కార్యాలయంలో నాల్గవ తరగతి ఉద్యోగిగా పనిచేస్తున్న వీరయ్యను వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మండలాలకు చెందిన నాల్గవ తరగతి ఉద్యోగులు సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధికారిగా వ్యవహరించిన జిల్లా అధ్యక్షుడు ఎండి. పాషా, ప్రధాన కార్యదర్శి దుబ్బాకుల కాశయ్య వెల్లడించారు. వీరయ్య నాల్గవ తరగతి ఉద్యోగుల సంక్షేమం కోసం గతంలో ఎన్నో పోరాటాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను కల్లూరు యూనిట్ పరిధిలోని సభ్యులందరు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల హర్షం వెల్లిబుస్తూ ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలిగా పి. శైలజ, గౌరవ అధ్యక్షుడిగా ఎస్‌కె. దస్తగిరి, మహిళా కార్యదర్శిగా కృష్ణవేణి, ఎస్‌కె. లాల్‌సాహెబ్, సిలార్ సాహెబ్, వై. శ్రీనివాసరావు, ఎం. లక్ష్మి, భుక్యా ప్రవీణ్‌కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం...

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షుడుగా వీరయ్య ఎంపిక కావడం పట్ల తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాస్, దూపాటి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మారెళ్ళ దేవేందర్, షేక్ దస్తగిర్ సన్మానించారు. డివిజన్ పరిధిలో వీరయ్యను ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయ ప్రమోషన్‌లు వెంటనే చేపట్టాలి








**-విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి**

**-టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి డిమాండ్**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ ప్రమోషన్‌లు వెంటనే చేపట్టాలని, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి డిమాండ్ చేసారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన చెప్పారు. ఆదివారం నేలకొండపల్లి లోని శ్రీసీతారామ ఫంక్షన్‌హల్ నందు టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశం జరిగింది. సమావేశంకు ముందు తొలుత టిఎస్‌యుటిఎఫ్ సంఘం జండాను ఆయన ఆవిష్కరించారు. ఆతర్వాత, మృతి చెందిన ఉపాధ్యాయులకు సమావేశం సంతాపం ప్రకటిస్తూ నివాళులు అర్పి ఒచింది. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధి చావా రవి మాట్లాడుతూ ఏళ్ళ తరబడి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. టెట్ నుంచి మినహాయింపు నిచ్చి ఉపాధ్యాయుల ప్రమోషన్‌లు చేపట్టాలని ఆయన చెప్పారు. అప్ గ్రేడేషన్ పూర్తి చేసి పండిట్, పిఇటిలకు ప్రమోషన్‌లు ఇవ్వాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఉన్న కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు వెంటనే ఉపాధ్యాయ పోస్టులు మంజూర్ చేయాలన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలల సమయాన్ని మిగిలిన రెసిడెన్షియల్ పాఠశాలల సమయానికి మార్చాలని, అన్ని గురుకుల పాఠశాలలను ఒకే డైరక్టరేట్ పరిధిలోకి తీసుకు రావాలని ఆయన చెప్పారు. మోడల్ స్కూల్ కేజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, హెల్త్ కార్డులు మంజూర్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగా సిపిఎస్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. కాంగ్రేస్ పార్టీ అధికారం లోకి రావడానికి ముందు అనేక హామీలను ఇచ్చిందని ఆయన చెప్పారు. విద్య వ్యవస్ధ సంక్షేభంలో ఉందన్నారు. రాష్ట్రంలో 22వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్య పర్యవేక్షణ వ్యవస్ధ పూర్తిగా కుప్ప కూలిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు కల్పించాలని ఆయన చెప్పారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసేంత వరకు విద్యా వాలంటీర్‌లను నియమించాలని ఆయన డిమాండ్ చేసారు. కనీసం వచ్చే విద్యాసంవత్సరం నుండి అయినా ప్రభుత్వ పాఠశాలలు సవ్యంగా ప్రభుత్వం నిర్వహించాలని ఆయన చెప్పారు. రాష్టంలో కాంగ్రేస్ పార్టీ అధికారం లోకి వస్తే మూడు డిఏలు ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జివి నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గభవాని, జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, షమి, జిల్లా కోశాధికారి వి.రాంబాబు, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్.రంజాన్, జిల్లా కార్యదర్శి పి.సురేష్, షేక్.ఉద్దండ్‌షరీఫ్, జిల్లా కమిటీ సభ్యులు నెల్లూరి వీరబాబు, రాజశేఖర్, శ్రీకాంత్, రంజాన్, రాందాస్, నరసయ్య,సుధాకర్, వలి, సతీష్ , నవాబ్‌సాహెబ్, అయినాల గోవిందరావు, తొర్తి గురవయ్య, రావెళ్ళ అరవింద్‌కుమార్, నాగార్జున, విజయకుమార్, మంగేశ్వరీ, కవిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ క్రాస్‌రోడ్డు రమేష్ దాబా-2లో ఘర్షణ
## తెల్దారుపల్లి యువకులు, ఖమ్మం రేవతి సెంటర్ యువకుల మధ్య ఘర్షణ

**ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలింపు**

**ఆస్పత్రిలో మరోసారి ఘర్షణ**

**ఖమ్మం రూరల్ ఎస్ఐ సురేష్, కానిస్టేబుల్‌కు గాయాలు**

*ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*

ఖమ్మం రూరల్ మండల పరిధిలో కోదాడ క్రాస్‌రోడ్డులో రమేష్ దాబా-2లో శనివారం అర్ధరాత్రి యువకులు ఘర్షణ పడ్డారు. మద్యం మత్తులో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో నలుగురు యువకుల తలల పగిలి గాయపడ్డారు.

పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. కోదాడ క్రాస్‌రోడ్డులోని రమేష్‌దాబా-2లో శనివారం అర్ధరాత్రి తెల్దారుపల్లికి చెందిన యువకులు, ఖమ్మం రేవతి సెంటర్‌కు చెందిన యువకులు మద్యం మత్తులో ఘర్షణ పడి తీవ్రంగా కొట్టుకున్నారు. ఈ గొడవల్లో నలుగురు యువకుల తలలు పగిలాయి. వీరిని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా మరోసారి ఖమ్మం రేవతి సెంటర్ వర్గీయులు 50 మందికి పైగా ఆస్పత్రికి చేరుకుని తెల్దారుపల్లి గ్రామస్తులను పరిగెత్తించి కర్రలతో దాడి చేశారు. ఈ ఘర్షణను అడ్డుకోబోయిన ఖమ్మం రూరల్ ఎస్ఐ సురేష్‌తో పాటు కానిస్టేబుల్‌పై కూడా దాడి చేశారు. ఎస్ఐ చేతిపై గాయం అయింది. ఘటనా స్థలికి చేరుకున్న ఖమ్మం టూటౌన్ పోలీసులు కొందరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన వారి కోసం రేవతి సెంటర్ పరిసర ప్రాంతాల్లో అన్వేషిస్తున్నారు. సిసి కెమెరా ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటన విషయం తెలుసుకున్న పోలీసు కమిషనర్ అశ్వని దత్ ఆస్పత్రికి చేరుకున్నారు.





**దాబాల్లో విచ్చలవిడిగా మద్యం పోలీసులపై దాడి చేయడం ఏంటి..?**

కోదాడ క్రాస్ రోడ్డులో జరిగిన ఘర్షణలో తెల్దారుపల్లి, రేవతి సెంటర్ యువకులు మద్యం సేవించి నానా రభస చేశారు. ఘర్షణను అడ్డుకోబోయిన పోలీసులపై దాడి చేయడం ఏంటని, అందులోనూ డ్యూటీలో ఉన్న ఎస్ఐపై దాడి చేయడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

దాబాల్లో మద్యం సిట్టింగ్‌ను అనుమతించడం వలనే ఘర్షణలకు కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫ్యామిలీ దాబా అని పేరు పెట్టి బార్, వైన్స్‌ల్లో అమ్మినట్టు విచ్చలవిడిగా మద్యం అమ్మకం చేయడం వలనే ఫ్యామిలీతో ఈ దాబాకి రావాలంటే జనం భయబ్రాంతులకు గురవుతున్నారు. రోడ్డు పక్కనే ఇంత జరుగుతున్నా పోలీసు, ఎక్సైజ్ శాఖ వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా పోలీసులు వాళ్ల దాబా యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం అమ్మకాలు నిలిపేయాలని, సిట్టింగ్‌ను ఆపేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.




## ప్రశాంతంగా సీఈఓ ప్రవేశ పరీక్ష



*కల్లూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*

కల్లూరులోని గురుకుల కళాశాలలో సీఈఓ ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం. నుంచి గం. 1.30 వరకు జరిగిన ఈ పరీక్షలో బాల బాలికలకు గాను మొత్తం 384 మంది విద్యార్థులకు గాను 374 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. పది మంది గైర్హాజరు అయినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షలను తహశీల్దార్ పులి సాంబశివుడు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది, ఎస్సై షాకీర్‌లు పర్యవేక్షించారు. ఇంటర్‌లో ప్రవేశించినందుకు ఈ పరీక్షలను నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ మహిళల, పురుషుల జట్లు ఎంపికలు



*కల్లూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*

కల్లూరులోని మినీ స్టేడియం క్రీడా ప్రాంగణంలో ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జట్ల ఎంపికలు జరిగాయి. 50 మంది పురుషులు, 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అదే విధంగా ఖో ఖో శిక్షకులు వ్యాయామ ఉపాధ్యాయులు ఎంపికైనటువంటి క్రీడాకారులు 8 నుంచి 11వ తేదీ వరరకు అసోసియేషన్ వారు నిర్వహించు కో కో పోటీల్లో పాల్గొనటానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పాల్గొనటానికి 15 మంది మహిళలు, 15 మంది పురుషులను ఎంపిక చేయడం జరిగిందని, న్యాయ నిర్ణేతలు శిక్షకులు బృందం వారితో పాటు వెళ్ళటం జరగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు క్రీడల కమిటి సభ్యులు కె. రాధాకృష్ణ, టి. గౌతమ్‌రెడ్డి, వి. రామారావు, రాఘువులు తదితరులు పాల్గొన్నారు. షేక్ సాధిఖ్ అలీ ఈ కార్యక్రమానికి సహకరించారు.

## న్యాలక్ష్మీపురంలో పాలకవర్గం పదవి విరమణ

*ముదిగొండ,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని న్యాలక్ష్మీపురం గ్రామంలో 5సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సర్పంచ్ వాకదాని కన్నయ్య, ఉప సర్పంచ్ వెలటూరి మైసమ్మ 7వ వార్డు మెంబర్, వార్డు సభ్యులు యలగందుల సాయిబాబా, మార్ది వీరయ్య, సయ్యద్ నహిద, బట్ట లక్ష్మీ, సయ్యద్ రఫీ, గడ్డం వెంకటరమణ, వెలటూరి మల్లమ్మ, వార్డు సభ్యుల పాలకవర్గ పదవి విరమణ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని గ్రామ ప్రజలు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ కన్నయ్య మాట్లాడుతూ.. 2019 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాదించినప్పటి నుండి పదవి విరమణ వరకు ప్రజాసేవ పరమావదిగా అండగా ఉండి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉన్నానని, ప్రజల సహాకరంతో, పాలకవర్గం అండదండలతో గ్రామాన్ని అభివృద్ధి దశలో ఉంచానని , ప్రభుత్వ ఆదేశానుసారం పల్లె ప్రకృతి వనం,డంపింగ్ యార్డు, క్రీడా ప్రాంగణం, అంతర్గత సీసీ రోడ్లు, కేవీబీవీ జూనియర్ కళాశాల, ఇలా అనేక రకాల అభివృద్ధి పనులు నా హాయాంలో జరగడం అదృష్టంగా బావిస్తున్నానన్నారు. సమావేశం



అనంతరం గ్రామ ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహామ్మద్ అజ్గర్ మాట్లాడూత... దేశాన్ని వణికిస్తున్న కరోనా సమయంలో గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ తోటి మనుష/లు సైతం దగ్గరకు రాని సమయంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలు భయబ్రాంతులకు గురి కాకుండా అందరికి దైర్యం చెప్తూ చనిపోయిన వారి అంత్యక్రియలు సైతం దగ్గరుండి పంచాయితీ సిబ్బంది సహాయంతో జరిపించారు. ఆ క్రమంలో సర్పంచ్ కన్నయ్యకి బ్లాక్ పంగస్ అనే భయంకరమైన వ్యాధి సోకినా తన మనోధైర్యాన్ని కోల్పోకుండా తన ఆత్మస్థైర్యంతో కోలుకొని మరల తన సేవలను గ్రామంలో యధావిధిగా కొనసాగించిన సర్పంచ్‌కి గ్రామ ప్రజలందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల అధికారులు, రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయితీ సిబ్బంది, సెక్రటరీ, ఓబీనబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాప చేరింది ...పాపం పండే రోజుంది...!

**శిశు గృహకు పసికందు తరలింపు**

**అమ్మకమా ..?! ఐచ్ఛికమా ?**

**వేదికపైకి పాత్రదారులు**

**త్వరలో అరెస్టుకు రంగం సిద్ధం**

**తుది దశకు పాప మాయాజాలం మిస్టరీ**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ముక్కుపచ్చలారని పసికందు ... అందులోను ఆడబిడ్డ ... కన్నులు తెరువకముందే ఊరు దాటించేశారు... అంగట్లో ఆడబిడ్డ అమ్మకమా ...!? లేక దత్తత ... రకరకాల ప్రశ్నలు ... సంచలనం సృష్టించిన పాప మాయా జాలం కథ చివరి అంకానికి వచ్చింది... పసికందు ఎట్టకేలకు శిశు గృహకు చేరింది ... నిబంధనలు ఉల్లంఘించిన పాత్రదారుల మెడకు ఇక ఉచ్చు బిగిసే రోజే మిగిలింది ... భద్రాచలంలో పసికందు మాయాజాలం సంఘ టన రసకందాయంలో పడింది ... ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం ...

**-పాప మాయాజాలం..!**

భద్రాచలం పట్టణంలో అల్లూరి సీతారామరాజు కాలనీకు చెందిన ఓ గర్భిణీ ప్రైవేటు ఆసుపత్రిలో పురుడుపోసుకోవడం, అనంతరం పసికందు మాయాజాలం ఘటన గత కొద్ది రోజులుగా తీవ్ర చర్చనీయాంశమైన విషయం విధితమే. ఈ అంశంపై రకరకాల కథనాలు వెలువడ్డాయి. కాగా నాటకీయ పరిణామంలో ఆదివారం ఈ పసికందు భద్రాచలంలోని శిశు గృహకు చేరింది. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఈ పసికందును శిశుగృహకు పట్టణ సీఐ నాగరాజురెడ్డి ఆధ్వర్యంలో అప్పగించారు. అయితే పాప మాయా జాలంకు సంబంధించిన అనేక ఆసక్తికర విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఇప్పటికే భద్రాచలం పోలీ సులు నలుగురిపై కేసు నమోదు చేశారు.



డాక్టర్ స్పందన, గోపినందన్, ప్రవీన్, పల్లవీలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు భద్రాచలం సీఐ నాగరాజురెడ్డి ఆదివారం పాత్రికేయుల ముందు వెల్లడించారు. బయోలజీకల్ మదర్ ఇష్టపూర్వకంగా ఈ పాపను దత్తత ఇచ్చిందా .. లేక ఎవరైనా ఎత్తుకుపోయారా అనే అంశంపై ఆరా తీస్తున్నట్లు సీఐ తెలిపారు. పాప మాయాజాల ఘటనపై అన్ని కోణాల్లో విచారణ నిర్వహించామని సీఐ పేర్కొన్నారు. ఈ పాపకు సంబంధించి ఆసుపత్రుల్లో రిజిష్టర్‌లను పరిశీలించామని డీఎం అండ్ హెచ్‌వో ఇప్పటికే పాపకు సంబంధించిన బర్త్ రిజిష్టర్ సీజ్ చేయడం జరిగిందని సీఐ వెల్లడిం చారు. ఇందుకు సంబంధించి గ్రామపంచాయతీలో కూడా బర్త్ రిజిష్టర్‌ను పరిశీలించామని సీఐ పేర్కొన్నారు. ఈ ఘటనలో అన్ని రికార్డులను పరిశీ లించామని, సాక్ష్యుల వాగ్మూలాలను సేకరించామని సీఐ తెలిపారు. ఇంకా పూర్తి స్థాయిలో విచారణ కాలేదని, విచారణ కొనసాగుతోందని, ఈ కేసులో ఎవరి ప్రమేయం ఉన్న విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు.

**-అమ్మకమా ..?! ఐచ్ఛికమా ?**

భద్రాచలంలో పాప మాయాజాలం ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. అయితే ఈ పసికందు అమ్మకం జరిగిందా ..? ఐచ్ఛికంగానే అంతా సాగిందా అన్నది తేలాల్సి ఉంది. అక్రమ దత్తత జరిగిన మాట వాస్తవమేనని, జరుగుతున్న పరిణామాలు మాత్రం తేటతెల్లం చేస్తున్నాయి. భద్రాచలం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాప వ్యవరహారంలో పోలీసులు నలుగురుపై కేసులు నమోదు చేశారు. దత్తత ఇచ్చే వారు తీసుకునే వారు కొన్ని నియమ, నిబంధనలు పాటించాల్సి ఉంది. కానీ ఈ పాప వ్యవహారంలో అటువంటివి ఏమీ జరగలేదని ప్రచా రం జరుగుతుంది. దీనిపైనే పోలీసులు లోతుగా అధ్యయనం చేస్తున్నట్లు తెలుస్తుంది. స్థోమత లేకపోవడం మూలంగానే పాపను ఇచ్చేయాల్సి వచ్చిం దని పాప తల్లి వెల్లడిస్తున్నట్లు ఒక వీడియో ప్రసార మాధ్యమంలో ఉంది. అయితే ఈ కేసులో ఈ దత్తత వ్యవహారంలో ఈ నలుగురితో పాటు మరెవ్వరన్న ప్రమేయం ఉందా అన్నది విచారణ సాగుతోంది. ఇందులో సొమ్ములు చేతులు మారాయా ? ఆడ బిడ్డను అమ్మకానికి పెట్టారా ? అన్న ది తేలాల్సి ఉంది. మరికొద్ది రోజుల్లోనే ఈ వ్యవహారాన్ని పూర్తి స్థాయిలో తేలుస్తామని, దోషులను మాత్రం విడిచిపెట్టేది లేదని సీఐ నాగరాజురెడ్డి విలేకర్ల ముందు వెల్లడించారు. ఎట్టకేలకు పాప శిశు గృహకు చేరడం ఈ వ్యవహారంలో కొంత ముడి వీడినప్పటికి పసికందు మాయాజాలం ఘటనలో ఎవరెవరు కటకటాల పాలు అవుతారో అన్నది మరికొద్ది రోజుల్లో నే తేలనుంది. అయితే పాపను శిశు గృహంకు అప్పగించే విషయంలో జరిగిన పరిణామాలు ఒకింత అనుమానాలకు దారి తీసాయి. గంటల తరబడి భద్రాచలం పాత్రికేయులు శిశు గృహం ముందు వేచి చూడాల్సి వచ్చింది. దత్తత పాప విషయంలో విచారణ నిష్పక్షపాత్రంగా జరుగుతుందా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఇందులో అధికారుల పాత్రపై కూడా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏదేమైనా భద్రాచలంలో తరుచూ ప్రైవేటు ఆసుపత్రులలో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం బాధాకరంగా ఉంటుందని స్థానికులు చర్చించుకోవడం వినిపించింది.

# ఆ సార్ మోనార్క్

**అర్హత లేకున్నా అందలమెక్కారు**

**ఆరోగ్య శాఖని భ్రష్టుపట్టిస్తున్నారు**

**అక్రమ బదిలీలతో నియంత పాలన**

**అన్‌టైడ్ నిధుల గోల్‌మాల్**

**ఓ ఉన్నతాధికారి వెన్నుదన్ను**

**బాధితులు ఆందోళన చేస్తున్నా డోంట్‌కేర్**

**ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు అవినీతి జబ్బుపట్టి అంపశయ్యనెక్కింది. చాలా రోజులుగా అడ్డుఅదుపూ లేకుండా సాగుతున్న ఈ భాగోతాలు వీధినపడి.,అరాచకాలు తారా స్థాయికి చేరడంతో ఇందుకు కారకులైన వారి నియంతృత్వం వెంటిలేటర్‌మీద ఊపిరాడక కొట్టుకుంటున్నది. ఇదివరలో అశ్వారావుపేటలో పనిచేసిన ఓ ఉద్యోగి ఈ దారుణాలకు నాయకత్వం వహించి, వ్యవస్థని అస్తవ్యస్తం చేస్తున్నట్లు ఆరోపణలు పెరిగిపోతున్నాయి. దీనికి సంబంధించిన పూర్వాపరాలిలా ఉన్నాయి.



**జడలు విప్పిన అవినీతి :**

ఓ ఉద్యోగి తనకు ఏమాత్రం అర్హత లేకున్నా జిల్లా వైద్యఆరోగ్య శాఖలో పాగావేసి, బోడి పెత్తనాలు చేస్తున్నట్లు ఆరోపణలు మిన్నంటుతున్నాయి. ఆ క్యాడర్‌లో కూర్చోవాలంటే ఆయనకున్న ప్రస్తుత విద్యార్హత చాలదట. అయినా పైస్థాయి అధికారి అండదండలు పుష్కలంగా ఉండటంతో వీరు ఆడింది ఆట పాడింది పాట అనే విమర్శలున్నాయి. ఈ మోనార్క్ నియంత పాలన ముందుగా అశ్వారావుపేట నుంచే మొదలైనట్లు చెబుతున్నారు. ఇక్కడ పనిచేసే కాలంలో ఎఎన్ఎం ల బదిలీల్లో వేలుపెట్టి బాధిత సిబ్బంది ఆగ్రహానికి గురయ్యారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఆయుష్మాన్‌భారత్ కార్యక్రమంలో భాగంగా పల్లెదవాఖానాలు వచ్చాయి. అశ్వారావుపేట మండలంలో మొత్తం 12 వెల్‌నెస్ సెంటర్లిచ్చారు. కాగా వీటి అభివృద్ధికోసం ఆయా సెంటర్ సామర్థ్యాన్ని బట్టి రూ.15నుంచి రూ.25వేల దాకా సర్కార్ నిధులిస్తుంది. వీటిని ఖర్చు చేయడానికి పద్ధతేంటంటే.,అక్కడి ఎఎన్ఎం-వైద్యాధికారి.,ఈ ఇద్దరూ కలిసి జాయింట్ అక్కౌంట్ ఆపరేషన్‌ద్వారా నిధులు ఖర్చు చేయాల్సి ఉంది. కానీ మోనార్క్ సార్ మాత్రం ఈ నిబంధనలను మార్చి పారేశారట. కాంట్రాక్ట్ బేస్‌మీద నియమించబడ్డ "ఎంఎల్‌హెచ్‌పి"లకు అగ్రతాంభూలమిచ్చారు. డాక్టర్-ఈ ఎంఎల్‌హెచ్‌పి లిద్దరినీ డబ్బులకు జత కలిపారు. నిజానికి ఏ ప్రభుత్వాంగంలో కూడా కాంట్రాక్ట్ మీద పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగికి నిధులను డ్రా చేసే అధికారం కట్టబెట్టరు. కానీ ఇక్కడ అలా కాదు. ఇదొక ప్రత్యేక సామ్రాజ్యం. వీళ్ళకి వీళ్ళే రాసుకుని అమలు చేస్తున్న రాజ్యాంగం. అందుకని సార్ గారు టెంపరరీ విభాగానికి ఆర్థిక అధికారాలు దఖలు పరిచారు. అదే ఎఎన్ఎం ఉంటే కమీషన్లు పీకడానికి ఇబ్బందులనే దురుద్దేశ్యంతోనే ఇలా మార్చారనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి. ఏణ్ణార్థంగా ఇదే దందాయిజమట. అడిగే దిక్కులేదు. ఎవరైనా అడిగితే వాళ్ళపై కక్షసాధింపు. ఈ కక్ష సాధింపులపై వరుస కథనాలను అందించడం జరుగుతుంది. సరే.,ప్రస్తుత విషయానికి వస్తే ఈ మోనార్క్ కథలు ఒకటికాదు రెండు కాదు. అంతటా నియంతృత్వమే. ఎంఎల్‌హెచ్‌పి ల అడ్డగోలు బదిలీలతో వైద్యఆరోగ్యశాఖకే కళంకం తెచ్చినట్లు తెలుస్తున్నది. డబ్బులిస్తే చాలు ఎవరినైనా లేపేస్తారట.,ఎక్కడైనా పోస్టింగ్ ఇచ్చేస్తారట. క్షణాల్లో కోరుకున్న సీటు ఖాయం చేసేస్తారట. ఇతర జిల్లాల వారికి కూడా ఈ సార్ సదవకాశాలు కల్పించేస్తారని ప్రతీతి. ఇలా ఎన్నో అక్రమాలున్నాయంటూ కొందరు తాత్కాలిక ఉద్యోగులు సయితం ఆందోళన చేస్తున్నారు.

**ప్రశ్నిస్తే కక్షసాధింపు : 104 డ్రైవర్ శంకర్**

ఈక్రమంలో శంకర్ అనే104 డ్రైవర్ ఒకరు ప్రభాతవార్తకు తన గోడు చెప్పుకున్నారు. 2016-2018 సంవత్సరాల మధ్యకాలంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాల చెల్లింపుకు ఏజన్సీ లేదని, దీంతో చిన్న ఉద్యోగుల జీవితాలను ఆదుకునేందుకు ఓ ఉద్యోగి పెద్దమనసు చేసుకుని పిఎఫ్,ఈఎస్ఐ ల సర్దుబాట్లు చేశారని శంకర్ వివరించారు. ఆ తరువాత ఏజన్సీ వచ్చాక రూ.40లక్షలకు పైగా నిధుల విషయంలో గందరగోళం ఏర్పడినట్లు సెల్ఫ్‌డిక్లరేషన్ పేరుతో తమను అవస్థపాలు చేశారని ఆయన ఆరోపించారు. ఏజన్సీ లేని సమయంలో జీతాలు సర్దుతూ దాన్నుంచి మినహాయించిన పిఎఫ్-ఈఎస్ఐ నిధులపై తాము అవస్థలు పడ్డామని, దాన్ని ప్రశ్నిస్తే నాపై కక్షసాధింపు చేసి, నా పేద కుటుంబం కడుపుమీద కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. 3 మాసాల వేతనాన్ని చెల్లించకుండా డిఎంఅండ్‌హెచ్ఓ శిరీష తనను వీధినపడేశారని ఆరోపించారు. 2023 జనవరి-ఫిబ్రవరి-మార్చి నెలల జీతం ఎగ్గొట్టి మార్చి 3 న తనను అన్యాయంగా ఉద్యోగం నుంచి తీసేశారని దుయ్యబట్టారు. ఒక్కడొక కోటరీ నడుస్తున్నదని, అడుగడుగునా చిన్న ఉద్యోగుల పొట్టలు కొడుతున్నారని, ఈ దురాగతాలకు వ్యతిరేకంగా తాను పాదయాత్ర ద్వారా హైద్రాబాద్ చేరుకుని రాష్ట్రముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వీరి అవినీతిపై తాను యుద్ధం మొదలెట్టినట్లు శంకర్ వెల్లడించారు.



## పెద్దమ్మగుడిలో భక్తుల సందడి

**పాల్వంచ, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:**

పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి గుడిలో భక్తులు ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో పోటెత్తింది. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి హైదరాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, గౌతంపూర్, సుజాతనగర్, మణుగూరు, భద్రాచలం, బూర్గంపాడు, చంద్రుగొండ, సత్తుపల్లి నుంచి పక్కల జిల్లాల నుంచిభక్తులు పాలొనగని అన్నప్రాసన్నలు, వాహనపూజలు, తలనీలాలు అమ్మవారికి చీరెలు, ఒడిబియ్యం, బోనాలు సమర్పించారు. ఆలయ ఈవో రజినికుమారి, దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, చింతా నాగరాజు, బండి చిన వెంకటేశ్వర్లు, గంధం వెంగళరావు, మాలోత్ సువాలి పాల్గొన్నారు.

## 7న ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు

**కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ః**

స్దానిక ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద గల టీటీడీసీ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి విశ్వకర్మ అని పిలవబడే కొత్త పథకంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సదస్సు ఉదయం 10.00 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం సాంప్రదాయ అసంఘటిత రంగంలో స్వహస్తాలతో లేదా పరికరాలతో ఉత్పత్తులు తయారు చేయువారు తమ తమ వృత్తులలో ఆధునిక ఉపకరణాలు నైపుణ్యంగా వినియోగించుకోవడమని ఆయన అన్నారు. వృతి కళాకారులు, హస్తకళాకారులు సంపన్న సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ, మరింత అభివృద్ధి చేయటం, వాటిపై అవగాహన పెంపోందేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ పథకంతో జిల్లాలో అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ అవగాహన సదస్సులో సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొంటారని, కమ్మరులు, స్వర్ణకారులు కుమ్మరులు, వడ్రంగులు, శిల్పులు మొదలైన వృత్తులలో నిమగ్నమై వున్న సాంప్రదాయ చేతివృత్తులవారు, హస్తకళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.